# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

## The Bombay Andhra Mahasabha & Gymkhana

సంపుటి - 80    సంచిక - 02    ఏప్రిల్ - 2014


తెలుగు భాషా, సాహితీ, సంస్కృతి, కళల, క్రీడల వార్తా విశేషాల..

# దర్పణం











**Eknath Sangam**

BOT - Chairman



**Manthena Ramesh**

BOT - Secretary


Worli's most trusted Academic Partner since 1985
SV
SINCE : 1985
S. V. CLASSES
(The Scholar's Classes)
JOIN FOR OUTSTANDING PERFORMANCE
NOW FEW ADMISSIONS AVAILABLE FOR REGULAR BATCHES
X (S.S.C.)
• All Subjects
Special concessions for
Afternoon session school students
XII COM
Separate Batches for S.P. & Maths
• Including Languages & I.T.
PASS S.S.C /H.S.C. PRIVATELY
(Mumbai Board)
HURRY ! Batches Starts from - 14th April, 2014
Specialised Coaching For Std. : IX
With strict work in Orals &
Weekly written Test.
Separate Air conditioned Class rooms for Std. :
VIII, VII, VI & V
Special attentions for Hindi, Marathi subjects
• Fluctuating Batches for : Karate, Dance & Cricket Learning students.
• Huge Concessions available for scholars
• Morning & Evening Batches Available
» Efficient Talented, Experienced & Enthusiastic Teaching Team
» Spacious, Illuminated, Air coditioned Audio Visual Class rooms
» Qualitative Standards in Education Developing with Ethical Values
Join Us As A Student & Leave Us As A Scholar
Advt.
121/1, B.D.D.Chawls, S.S. Amrutwar Marg, Worli, Mumbai - 400 018. Tel.: 2496 2847, 2490 0900, 69539827, 9322850596, 8097575809. Fax : 24962848
Office Time : 9 a.m. to 8 p.m.

# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

# The Bombay Andhra Mahasabha & Gymkhana

10-C, Lakhamshi Napoo Road, Dadar (E), Mumbai - 400014, Tel.: 24144377 / 24144388, Fax : 24119832

# దర్పణం

**అధ్యక్షులు / సంపాదకత్వం**

సంకు సుధాకర్

**ప్రధాన కార్యదర్శి/ సహకారం**

యాపురం వెంకటేశ్వర్

**పదాధికారులు**

అనుమల్ల రమేశ
ఉపాధ్యక్షులు, పరిపాలనా శాఖ

గట్టు నర్సయ్య
ఉపాధ్యక్షులు, సాంస్కృతిక శాఖ

నడిమెట్ల యెల్లప్ప
ఉపాధ్యక్షులు, సాహిత్య, జింఖాన

రాపెల్లి పరమేశ్వర్
కోశాధికారి

యెలిగేటి రాజ్‌కుమార్
సంయుక్త కార్యదర్శి, పరిపాలనా శాఖ

శ్రీమతి రాధామోహన్
సంయుక్త కార్యదర్శి, సాంస్కృతిక శాఖ

వేముల మనోహర్
సంయుక్త కార్యదర్శి, సాహిత్య, జింఖాన

ఏ.వి. నాగేశ్వరరావు
పి. ఆర్. ఓ.

**సమన్వయ సంపాదకులు**

సంగెవేని రవీంద్ర

**సంపాదక సలహాదారులు**

ఏ. మల్లికార్జునరెడ్డి

**సహ సంపాదకులు**

డా॥ పాము మనోహర్


## ఒక మాట

**మహాసభ సభ్యులకు, శ్రేయోభిలాషులందరికీ నమస్కారం...!**

మహాసభ సభ్యులందరిలో నూతనోత్సాహాన్ని నింపి, మహాసభ పట్ల మళ్లీ పూర్వపు ఆసక్తిని కలిగించాలనే మా ప్రయత్నానికి మీ అందరి నుండి గొప్ప స్పందన లభించడం మాకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోంది. మీ ఆకాంక్షలకు అనుకూలంగా మహాసభలో నాణ్యమైన కార్యక్రమాల్ని నిర్వహించి, మీ అంచనాలను మించి కృషి చేసేందుకు మేం నిబద్ధులమై ఉన్నాం.

దర్పణం పత్రిక పట్ల మీరు చూపించిన ఆదరణ మా కర్తవ్య భారాన్ని పెంచింది. దర్పణాన్ని మరింత గొప్పగా తీర్చిదిద్దేందుకు మమ్మల్ని కర్తవ్యోనుముఖుల్ని చేసింది. మహాసభ కార్యక్రమాల వివరాలతో పాటు సాహితీ సంస్కృతుల, భాషావికాసాల పత్రికగా తీర్చిదిద్ది మీ అందరిని అలంరించడంతో పాటు మీలో ఉన్న సాహితీపిపాసకు ఒక వేదికగా మారాలన్నదే మా ఆకాంక్ష. దర్పణం పత్రిక తెలుగు గడ్డపై వెలువడే పత్రికల స్థాయిలో వెలువరించి, దేశవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రముఖులకు, సంస్థలకు అందించి ఆంధ్రమహాసభ గౌరవప్రతిష్టలకు సరికొత్త వెలుగుల్ని అద్దేందుకు మేం ప్రయత్నిస్తున్నాం.. మీరు మీ రచనలు పంపి సహకరించాలని కోరుతున్నాం.

గెలుపోటములను క్రీడాస్ఫూర్తిగా తీసుకోవాలనీ, ఓడినవారు కూడా ఎంతో మేధావులనీ, వారి సేవలు కూడా అంధ్రమహాసభ వికాసానికి అనివార్యమనే సదుద్ధేశంతో ఎన్నికల్లో పోటీ చేసిన 64 మందితో ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాం. ఆ వివరాలను ఈ సంచికలో మీకు అందిస్తున్నాం. మీరు కూడా మాకు సలహాలు, సూచనలు అందించి, మనమంతా ఒక్కటేననే భావనను పెంచి వైషమ్యాలకు, వైరుధ్యాలకు అతీతంగా ఆంధ్రమహాసభను తీర్చిదిద్దేందుకు మాకు సహకరించాలనీ మనవి చేస్తున్నాం.

ఆంధ్రమహాసభ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, పరిపాలన అవసరాల దృష్ట్యా అప్పుడప్పుడు కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చినా వాటిని మీరు సహృదయంతో అర్థం చేసుకొని సహకరిస్తారనీ, సంస్థాపరమైన నిర్ణయాలే తప్ప వ్యక్తిగత ప్రయోజనాలకు ఎలాంటి తావులేదనీ మీకు సవినయంగా మనవి చేస్తున్నాను.

ఆంధ్రమహాసభకు చెందిన కొన్ని వికాసకార్యక్రమాలను గుర్తెంచి వివిధ రంగాల్లో నిష్ణాతులైన సభ్యులతో కొన్ని సబ్‌కమిటీలు వేయాలనుకుంటున్నాం. అట్లాగే ముంబయి పరిసర ప్రాంతాల తెలుగు సంఘాలతో ఒక ప్రత్యేక స్నేహసమ్మేళనం ఏర్పాటు చేసి సహృద్భావం పెంచాలనే ఆలోచనలో ఉన్నాం. త్వరలోనే అమలు చేస్తామనీ హామీ ఇస్తున్నాం.
మీ సహకారం సర్వదా అభిలషణీయం.. అనివార్యం..!
మీ అందరికీ మరొక్కసారి ధన్యవాదములు అందిస్తూ....

Sudhakar sanku

సంకు సుధాకర్
అధ్యక్షుడు



## పాఠక దర్పణం

## సంతోషంగా ఉంది.

సంకు సుధాకర్‌గారికి నమస్తే...!

చాలా రోజుల తర్వాత మళ్ళీ దర్పణం అందుకోవడం మాకు చాలా సంతోషంగా ఉంది. అప్పట్లో దర్పణం మా అభిమాన పత్రికగా మమ్మల్ని ప్రతినెలా వివిధ అంశాలతో అలరించేది. మధ్యలో ఆగిపోవడం ఎంతో బాధనిపించినా మళ్ళీ మా చేతుల్లోకి చేరడం నిజంగా గొప్ప అనుభూతి కలిగించింది.

ఎన్ని అడ్డంకులు ఎదురైనా దర్పణం పత్రికను రెగ్యులర్‌గా తీసుకురావాలనీ మీ సంపాదవర్గానికి, కార్యవర్గానికి సవినయంగా మనవి చేస్తున్నాం.

**- అప్పారి సత్యనారాయణ**

## సంతృప్తినిచ్చింది.

ముందుగా నూతన కార్యవర్గానికి అభినందనలు అందిస్తూ...

జరిగిన, జరగబోవు కార్యక్రమాల వివరాలతో పాటు ఎన్నో అంశాలను మాకు అందించిన దర్పణం మాకు పూర్తి సంతృప్తిని కలిగించింది. దర్పణం పత్రికను కేవలం ఆంధ్ర మహాసభ కార్యక్రమాల కరదీపికగా మాత్రమే కాకుండా ఒక పరిపూర్ణమైన మాసపత్రికగా తీర్చిదిద్దినట్లయితే మహారాష్ట్రలోని తెలుగు పాఠకులకు ఎంతో మేలు చేసినవారవుతారు.

కవితల సంఖ్యను పెంచండి.. ఇంకా వైవిధ్యమైన అంశాలను చేర్చితే దర్పణం తెలుగువారి హృదయదర్పణంగా మారుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. మీకు మరొక్కసారి ధన్యవాదములతో...

**- ఆర్. సౌజన్య**

## హేట్సాఫ్..!

సంకు సుధాకర్‌గారి సారథ్యంలో, యాపురం వెంకటేశ్వర్‌గారి సంపాదకత్వంలో వెలువడిన ఆంధ్రమహాసభ సమాచార కరదీపిక దర్పణం ఎంతో ముచ్చటగా ఉంది. వేదాంత జ్ఞానసభలు, తెలుగు కళాసమితి ఎన్నికల వివరాలు, ఉగాది ప్రత్యేక వ్యాసం, బొంత కథ ఇవన్నీ దేనికదే ఎంతో బాగున్నాయి. కె. శివారెడ్డి, అలిశెట్టి ప్రభాకర్ కవితలు ఎక్స్‌లెంట్‌గా ఉండి దర్పణానికే వన్నె తెచ్చాయి. అన్నింటికంటే మిన్నగా అధ్యక్షుడి సంకల్పాలు ఆశావహంగా ఉన్నాయి. వారికి సంకల్పసిద్ధి కలగాలనీ శుభాకాంక్షలందిస్తున్నాను.

మొత్తానికి ఒక పరిపూర్ణమైన మాసపత్రిక చదివిన అనుభూతిని మాకు కలిగించింది. మున్ముందు కూడా మంచి మంచి రచనలతో పాటు వివిధాంశాలతో దర్పణాన్ని తీసుకురావాలనీ, స్థానిక కవులకు, రచయితలకు ప్రాధాన్యం ఇవ్వాలనీ కోరుతున్నాం. మీ అందరికీ హేట్సాఫ్..!

**- వాసాల శ్రీహరి (వంశీ)**


## ఆశ్చర్యం కలిగించింది

నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలందిస్తూ...

సంకు సుధాకర్‌గారి సారథ్యంలో ఆంధ్రమహాసభ కార్యక్రమ వివరాలతో పాటు ఎన్నో విభిన్న అంశాలను పొందుపరుచుకొని మా చెంతకు చేరిన దర్పణం పత్రికకు స్వాగతం పలుకుతున్నాం. మీ అధ్వర్యంలో తొలి సంచికే అయినా తీర్చిదిద్దిన తీరు మాకు ఆశ్చర్యాన్ని కలిగించింది.

కుష్వంత్‌సింగ్ చరిత్రను, బొల్లి లక్ష్మీనారాయణ పరిచయాన్ని ప్రచురించడం ఎంతో ముదావహం. ఇలాగే ముంబయిలోని తెలుగు రచయితల్ని ప్రతినెలా ఒక్కొక్కరుగా పరిచయం చేస్తే ప్రవాస తెలుగు సాహిత్యానికి, సాహితీవేత్తలకు ఎంతో మేలు చేసిన వారవుతారు. దర్పణాన్ని ప్రతినెలా మాకు అందిస్తారనీ ఆశిస్తూ.. మీకు అభినందనలు.

**- వి. వి. రెడ్డి**






www.bamsg.org

mahasabha@gmail.com

Tel.: 022-4144377-88, Tel. Fax: 022-24119832


Advt.
WELCOME TO OUR DTDC STORE
IN YOUR AREA
DTDC Courier & Cargo Ltd.
CITI TRANS SERVICES
107 Ghudekar House, R.B.S.K. Bole Road,
Near Portgues Church, Next to Bharat Co. Op. Bank,
Dadar West, Mumbai- 4000028.
Mob: 09322648385 - 9664400766 - 9702267799
E. Nageshwar Rao
Send
MANGOS
any where in the world

# ఎన్నికల్లో పాల్గొన్న అభ్యర్థులు, శ్రేయోభిలాషులతో స్నేహసమ్మేళనం..





Gajam Sudharshan



Bhoga Sahadev



Yeldi Sudharshan



Pantagani Narendra



Pitla Balakrishna

**'గెలుపోటములు దైవాధీనాలు..'** అయితే కావొచ్చు కానీ, గెలుపుకు ఓటమికి మధ్య ఎలాంటి బేధం లేదు. గెలిచిన వారంతా ఎక్కడో ఒక చోట ఏదో విషయంలో ఓడిపోయిన వారే..! **'నిర్ణీతమైన ఒకానొక అనాధ క్షణాల గుండెల్ని పెకిలించుకువచ్చిన అత్యల్ప అనుభూతి గెలుపైతే, నిద్రంచుల్లో గాయపడ్డ ఖడ్గం చివర విచ్చుకున్న గుప్పెడు క్షణాలే .. ఓటమి..'** అన్నాడొక కవి. గెలిచిన వారంతా విజేతలని, ఓడినవారంతా పరాజితులనీ చెప్పలేం. గెలిచిన వారికి ఒక అవకాశం దక్కుతుంది.. ఓడిన వారికి ఒక అవకాశం తగ్గుతుంది. అంతేతప్ప గెలుపుకు మరెలాంటి ప్రత్యేకత ఉండదు.

ఈ అంశాన్నే ప్రధానంగా భావించి ఆంధ్రమహాసభ అధ్యక్షులు **సంకు సుధాకర్** ఒక అనూహ్యమైన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గెలుపోటములకు అతీతంగా ఎన్నికల బరిలో దిగిన అభ్యర్థులందరితో ఒక స్నేహసమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, **'నా దృష్టిలో పోటీ చేసిన వారంతా యోధులే.. గెలవాలనే కాంక్ష ఉన్న గెలుపొక్కటే సమర్థతకు నిదర్శనం కాదు.. మీరంతా ఆంధ్రమహాసభకు మీ వంతు సేవలందించాలనే సత్సంకల్పంతోనే పోటీ చేశారు. కానీ కొందరిని అవకాశం వరించింది. మరికొందరికి ఆ అవకాశం దక్కలేదు. కానీ పోటీ చేసిన మీ అందరి సేవల్ని మహాసభకు వినియోగించుకోవాలనీ, మీ ఆకాంక్షల్ని నెరవేర్చుకునే బాధ్యత మీకే అప్పగించాలనే సత్సంకల్పంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశాం. ఈ సమావేశంలో పాల్గొన్న మీరంతా ఒక్కొక్కరుగా మీరు ఎలాంటి సేవల్ని మహాసభకు అందించదలుచుకున్నారో.. ఎలాంటి మార్గదర్శనాన్ని మీకు అందించాలనుకుంటున్నారో నిర్మొహమాటంగా వివరించాలనీ, ఒక యజ్ఞంలో మీరు కూడా సమిధలుగా మారి మహాసభ కీర్తికిరీటంలో మణిపూసలై వెలగాలనీ మీ అందరికీ స్వాగతం పలుకుతున్నాను..'** అంటూ ప్రారంభోపన్యాసం చేశారు.

ముందుగా గత ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా పోటీ చేసిన బోగా సహదేవ్ మాట్లాడుతూ విజేతలకు అభినందనలు తెలిపారు.



Yagurvar Sanjay



Ponna Srinivasulu



Ganji Govardhan



D. Purshottam



Jakkani Ravindra

**ఆంధ్రమహాసభలో పెరిగిపోయిన గ్రూపు రాజకీయాలు తగ్గాలనీ, స్నేహపూరిత వాతావరణం ఏర్పాటు చేయాలనీ, ఇలాంటి సమావేశం నిర్వహించడం ఎంతో గొప్ప విషయమనీ, దర్పణం పత్రికను క్రమం తప్పకుండా తీసుకురావాలనీ** కోరారు.

కార్యవర్గ సభ్యుడిగా పోటీ చేసిన డా॥దంతాల పురుషోత్తం మాట్లాడుతూ, **'గెలుపోటముల్ని పట్టించుకోవాల్సిన అవసరం లేదనీ, ప్రతిసారీ ఫలితాలు మారుతూనే ఉంటాయనీ'** అన్నారు. **'ఒకవేళ నేను గెలిస్తే వికలాంగుల కోసం తయారు చేస్తున్న పరికరాలపై సభ్యుల్లో అవగాహన కల్పించాలనీ, వైద్య సహకారం అందించాలని అనుకున్నాననీ, అయినా భవిష్యత్తులో తప్పకుండా సహకరిస్తాననీ..'** హామీ ఇచ్చారు.

**<u>యెల్ది సుదర్శన్ పద్మశాలి</u> :-** నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు. పోటీ చేసిన వారందరితో స్నేహసమ్మేళనం చేపట్టడం నిజంగా అభినందనీయం. గతంలో జరిగిన వివాదాల జోలికి నేను పోదలుచుకోలేదు. భవిష్యత్తులో మాత్రం నేను తప్పకుండా ఆంధ్రమహాసభకు అవసరమైన చోట సహకరిస్తాను. క్రీడల్ని ప్రోత్సహించాలి. దర్పణంలో వివరాలన్నీ పొందుపరచాలి. భవిష్యత్తులో ఆంధ్రమహాసభ లో వివాదాలు పొడసూపకుండా జాగ్రత్త వహించాలి.

**<u>నరేంద్ర పంతగాని</u> :-** ఎన్నికల్లో గెలిచిన వారందరికీ కంగ్రాచ్చులేషన్స్.. ఆంధ్రమహాసభకు మంచి జరగాలి. గత ఎన్నికల్లో గెలిస్తే నా వంతుగా సేవలందించాలనీ అనుకున్నాను. అంతేగానీ, పదవుల మీద ప్రేమతో పోటీ చేయలేదు. నా వంతు సేవలేమైనా ఉంటే భవిష్యత్తులో తప్పకుండా సహకరిస్తాను.

**<u>పిట్ల బాలకిషన్</u> :-** పలు సంఘాలతో అనుబంధం ఉండడమే కాకుండా ఎన్నో సంఘాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న నాకు సామాజిక సేవలో అంతో ఇంతో అనుభవం ఉంది. అందుకే తెలుగు సంఘాలకు మాతృసంస్థ అయిన ఆంధ్రమహాసభ ఎన్నికల్లో పోటీ చేసాను. నేను ఓడినా ఎప్పటికీ అందుబాటులో ఉంటాననీ మాటిస్తూ, మహాసభలో విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రణాళికలు తయారు చేయాలి. పరీక్షల సమయంలో విద్యార్థుల కోసం ఒక స్టడీ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి.

**<u>సంజయ్ యెగుర్వార్</u> :-** గెలిచిన వారందరికీ శుభాకాంక్షలు. ఆంధ్రమహాసభలో మార్పులు జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గత మూడు సంవత్సరాలుగా ఆంధ్రమహాసభలో ఎన్నో వివాదాలు తలెత్తి ఎంతో అమూల్యమైన సమయం వృధా అయింది. ఇది పునరావృతం కాకుండా చూసుకోవాలి. ఎవరైన నిందుతులుంటే తప్పకుండా శిక్షలు పడాలి. కేవలం పేరుకోసం ఆంధ్రమహాసభలో పదవుల్ని తీసుకోకూడదని మనవి చేస్తున్నాను.

**<u>పొన్న శ్రీనివాసులు</u> :-** ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు అభినందనలు. ఇది నిజంగా కొత్త అంశం. అయితే మహాసభలో కార్యక్రమాలు నిర్వహించేందుకు ముందస్తుగా బడ్జెట్‌ను కెటాయించుకోవాలి. దాంతో ఆర్థిక క్రమశిక్షణ ఏర్పడు తుంది. కెటాయించిన నిధుల మేరకే కార్యక్రమాలు నిర్వహించాలి. ముఖ్యంగా క్రీడలు, విద్య పట్ల ఎక్కువ ఆసక్తి కనపరచాలి. వీటికోసం ప్రత్యేక నిధుల్ని కెటాయించాలి.


Marri Janardhan


Margam Mallesham


G. Venkateshwarlu


M. Chandrashekhar


Kante Ashok


Nakka Manohar


R. Gnaneshwar


A. Ramkumar


T. Mothiram


Samleti Srinivas


Sangoji Lingam



Sadula Ramesh



Sirimalla Srinivas



C. Ramesh Babu



K. Hariprasad



Sherla Prahllad



Bethi Venkatarajam

**<u>గంజి గోవర్ధన్</u> :-** గత మహాసభ ఎన్నికల్లో మూడు గ్రూపులు ఉండడం వల్ల ఎక్కువ మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఇది ఒకందుకు మంచిదే. ఎక్కువ మంది పోటీచే శారనీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. పోటీ ఎక్కువగా ఉన్నప్పుడే నాణ్య త పెరుగుతుంది. ఇలాంటి సమ్మేళనం ఏర్పాటు చేసి అందరి సలహాలు సేకరించడం మార్పుకు శుభసూచకం. అందరికీ ధన్యవాదములు.

**<u>గజం సుదర్శన్</u>:-** ఇలాంటి రివ్యూ మీటింగ్‌లు ఎంతో అవసరం. ప్రతి ఆరునెలలకొకసారి ఇలాంటి సమావేశాలు ఏర్పాటు చేయాలి. దర్పణం మొదటి సంచిక ఎంతో బాగుంది. అభినందనలు. అయితే ఇది ప్రతి నెల వెలువడేట్లు చూసుకోవాలి. మహాసభలో చేపట్టాల్సిన పనులెన్నో ఉన్నాయి. ముఖ్యంగా గదుల పరిస్థితి చాలా ఘోరంగా ఉంది. మరమ్మత్తులు చేపట్టాలి. నూతన భవనం నిర్మించడం కాకుండా ఉన్న వాటినే తీర్చిదిద్దాలి. ఎక్కడ అవసరం ఉంటే అక్కడ వెంటనే మరమ్మత్తులు చేపట్టి, వీలైనంత మేర గదుల్ని ఎయిర్‌కండిషన్డ్‌గా మార్చేందుకు ప్రయత్నించాలి.

**<u>జక్కని రవీంద్ర</u> :-** ఆంధ్రమహాసభ ద్వారా తెలుగు విద్యార్థుల్ని ప్రోత్సహించాలి. ఉపకార వేతనాలు కాకుండా దీర్ఘకాలిక  ప్రయోజనాలు నెరవేరేలా విద్యార్థులను ఆదుకోవాలి. ముఖ్యంగా పారిశ్రామికవేత్తల కమిటీని ఏర్పాటు చేసి విద్యార్థులకు మార్గదర్శనం కావించాలి. భవిష్యత్తులో మంచి పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా విద్యార్థులకు సహాయ  సహకారాలు అందించాలి.

**<u>మర్రి జనార్ధన్</u> :-** ఆంధ్రమహాసభలో ఎన్నికల తర్వాత మళ్ళీ ఎన్నికలు వచ్చేంత వరకు గ్రూపుల గురించి చర్చలు ఉండేవి. ఇప్పుడు అలాంటి చర్చలకు తావివ్వకుండా అన్ని గ్రూపుల అభ్యర్థులను పిలిచి స్నేహసమ్మేళనం ఏర్పాటు చేయడం గొప్పగా ఉంది. ఇది మార్పుకు సూచకం. గెలుపోటముల గురించి అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. ఓటమెప్పుడూ గెలుపుకు మొదటిమెట్టుగా భావించాలి. విబేధాలు తొలగాలంటే అన్ని సంఘాలను ఆహ్వానించి తగిన గౌరవమర్యాదల్ని అందించాలి. అంతేగాక దర్పణం కోసం ప్రత్యేకంగా ఆర్ఎన్ఐ తీసుకున్నట్లయితే ఖర్చు తగ్గుతుంది.

**<u>మార్గం మల్లేశం</u> :-** అందరూ కలిసి కట్టుగా ఉండాలి. విబేధాలు ఉండకూడదు. విద్యార్థులను ప్రోత్సహించాలి. ఎన్నికల తర్వాత సీక్రెట్ కౌంటింగ్ ఉండకూడదు. ఓపెన్‌గా సభ్యుల మధ్యే కౌంటింగ్ జరపాలి. అంతేగాక, ప్రస్తుతం ఆంధ్రమహాసభలో తెలంగాణ సభ్యులు కూడా ఉన్నారు గనక రాబోయే రోజుల్లో బతుకమ్మ ఆటకు ప్రాధాన్యత ఇవ్వాలి.

**<u>గంజి వేంకటేశ్వర్లు</u> :-** ముంబయిలోని తెలుగు విద్యార్థుల కోసం అప్పుడప్పుడు ఉపన్యాసాల పోటీలు నిర్వహించాలి. ముఖ్యంగా ఆంధ్ర మహాసభ భవనాన్ని పునర్నిర్మాణం కావించాలి. సభ్యుల్లో ఐక్యతాభావాన్ని పెంచేందుకు కృషిచేయాలి. వివాదాల జోలికి వెళ్ళకుండా అంతా కలిసికట్టుగా పనిచేస్తే మహాసభలో ఎన్నో గొప్ప కార్యక్రమాలు నిర్వహించవచ్చు.



Y. Rajkumar



Surukutla Suresh



Kasturi Sudhakar



A. Bhadrachalam



D. Gangadhar

**<u>మహేశ్వరం చంద్రశేకర్</u>:–** ఎంతో మంచి సంకల్పం తో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు అభినందనలు. అయితే కార్యవర్గం కాలపరిమితిని ఒక్క సంవత్సరం నుండి 2 సంవత్సరాలకు పెంచాలి. ఒక్క సంవత్సరంలో సభ్యుల సమర్థత గురించి తెలుసుకోలేం. అట్లాగే ఆంధ్రమహాసభ రాజ్యాంగం పాతబడిపోయింది. ఆధునిక కాలానికి అనుగుణంగా అందులో మార్పులు అవసరం. అందుకే అమెండ్‌మెంట్స్‌ను చేయాలి.

**<u>కంటే అశోక్</u> :–** ఓడిపోయిన వారిని విస్మరించకుండా ఇలాంటి సమావేశం ఏర్పాటు చేసినందుకు ధన్యవాదములు. దర్పణం కోసం శాశ్వత కమిటీని ఏర్పాటు చేయాలి. అంతేగాక జీవిత సభ్యుల్ని చేర్చుకుంటున్నప్పుడు పలు అంశాలను పరిగణలోకి తీసుకోవాలి. అందుకోసం స్క్రుటినీ కమిటీ నియమించాలి. అంతేగాక, జీవిత సభ్యులందరికీ కొత్తగా గుర్తింపు కార్డులు జారీ చేయాలి.

**<u>గాలి మురళీధర్</u> :–** ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత పోటీ చేసిన అభ్యర్థులతో సమావేశం ఏర్పాటు చేయడమనేది గొప్ప కాన్సెప్ట్. అందుకు అభినందనలు తెలుపుతున్నాను. కానీ, ఇంతమంచి సమావేశానికి ఎక్కువ మంది ఎన్నికైన కార్యవర్గ సభ్యులు దుమ్మా కొట్టడం కాస్త నిరాశను కలిగించింది. కార్యవర్గ సభ్యులు తమ బాధ్యతను గుర్తించి అధ్యక్షుడికి సహకరించినప్పుడే మహాసభకు గౌరవప్రదంగా ఉంటుంది. పరస్పర అవగాహన పెంచుకుంటూ, సమైక్యంగా ఉంటూ, ఉమ్మడి బాధ్యతను నెరవేర్చినప్పుడే పేరుప్రతిష్టలు వస్తాయి. విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించాలనీ, తెలుగు సంఘాలతో సమన్వయం స్థాపించాలనీ కోరుతున్నాను.

**<u>సిరిపురం రాజేశం</u> :–** అందరికీ నమస్కారములు.. గత మూడేండ్లలో ఆంధ్రమహాసభలో జరిగిన సంఘటనల వల్ల అసలు ఆంధ్రమహాసభకు రావాలంటేనే సంకోచంగా ఉండేది. అయితే ఐక్యతను పెంచే ఇలాంటి సమావేశం ఏర్పాటు చేయడం వల్ల మహాసభకు మంచి రోజులు వస్తాయనే ఆశ కలుగుతుంది. ఎన్నికల ఫారం పూర్తి ఉచితంగా ఇవ్వడం వల్ల అర్హతలేని వాళ్ళు కూడా పోటీ చేస్తు సంఖ్యను పెంచుతున్నారు. అలా కాకుండా వివిధ పదవుల కోసం పోటీ చేసే అభ్యర్థుల నుండి డిపాజిట్ వసూలు చేయాలి. టీటీడి కేంద్రాన్ని మళ్ళీ ఆంధ్రమహాసభకు వచ్చేలా చూడాలి. యోగా, వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలి.

**<u>ఓ.సుబ్రహ్మణ్యం</u> :–** ఇది నిజంగా ఎంతో అరుదైన సమావేశం. గతంలో పలు పదవుల్లో పనిచేసిన అనుభవం కలిగిన ప్రస్తుత అధ్యక్షులు సంకు సుధాకర్ నేతృత్వంలో కార్యవర్గం, ధర్మకర్తలు అంతా కలిసి కట్టుగా గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తారనీ ఆశిస్తున్నాను. అంతేగాక గతంలో రాజ్యాంగ సవరణ కోసం ఒక కమిటీ వేయడం జరిగింది. ఆ కమిటీ తన రిపోర్టును కూడా సమర్పించింది. వెంటనే రాజ్యంగా సవరణ దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**<u>ద్యావరిశెట్టి గంగాధర్</u> :–** ఏ సంస్థయినా ప్రగతిపథంలో పయనించాలంటే అందుకు అవసరమైన సహృద్భావ వాతావరణం ఉండాలి. కార్యవర్గం అంటే ఒక కుటుంబంలా ఉండాలి. ఇది గతంలో లోపించింది. బాధాపరితప్త హృదయాలతో కర్తవ్య బాధ్యతను నిర్వహించలేం. అందుకే ప్రశాంతమైన పరిస్థితులు ఉండాలి. రాజ్యాంగ సవరణ ప్రాధాన్యతగా ఉండాలి. రాజ్యాంగంలో ఉన్న లోపాలను గుర్తించి మార్చాలి. కార్యవర్గానికి ఎంపికైన వారు తప్పనిసరిగా సమయాన్ని ఇవ్వాలి. సమయాన్ని కెటాయించలేని వారు ఎన్నికల్లో పాల్గొన కూడదు. కేవలం సాంస్కృతిక కార్యక్రమాల కోసం లక్షలు ఖర్చుపెట్టకుండా మిగతా అంశాలపై కూడా దృష్టి సారించాలి. ఎలాంటి పరిస్థితుల్లో కూడా ప్రతికూల భావోద్వేగాలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.


Jilla Govardhan


V. Srihari (Vamshi)


Sangeveni Ravindra


Gali Muralidhar


Siripuram Rajesham


O. Subramaniam


Dr. Pamu Manohar

**<u>డా॥ పాము మనోహర్</u> :-** కలిసి ఉంటేనే కలదు సుఖం.. మనం ఇప్పుడు ఒక విచిత్రమైన సంధి సమయంలో ఉన్నాం. కులాలు, ప్రాంతాలుగా విడిపోయి అంతర్గత కలహాలతో సతమతమవుతున్నాం. ఎవరైతే సంస్థ బాగోగుల కోసం తమ సమయాన్ని, శక్తిని వినియోగిస్తున్నారో వారికి అవకాశాలు ఇవ్వాలి. కేవలం పోటీ చేయాలన్న కాంక్షతో పోటీ చేయడం కాకుండా, సంస్థ కోసం తాను ఏం చేయగలుగుతాను అని ఆత్మవిమర్శ చేసుకోవాలి. వైద్య, క్రీడా, విద్యా రంగాల పట్ల ఎక్కువ శ్రద్ధ పెట్టడం అవసరం. అట్లాగే తెలుగు సాహిత్యాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలి. మైత్రి, సామరస్య భావాల పెంపుకోసం కృషి చేయాలి.

**<u>జిల్లా గోవర్ధన్</u> :-** రావణాసురుడి వద్ద లక్ష్మణ్‌డు జ్ఞానోపదేశం పొందిన రీతిలో నేడు సంకు సుధాకర్ పోటీ చేసిన అభ్యర్థులందరినీ ఆహ్వానించి ఇలాంటి చర్చాగోష్టి పెట్టడం ఎంతో అభినందనీయం. రాబోయే రోజుల్లో ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉండాలనీ, ఆహ్లాదకరమైన వాతావరణం సృష్టించాలనీ ఆయన చేస్తున్న ప్రయత్నం చాలా బాగుంది. దర్పణంతో సహా పలు కార్యక్రమాలు నెలవారీగా నిర్వహించి సభ్యులకు ఆమోదాన్ని కలిగించాలనీ కోరుకుంటున్నాను.

**<u>సంగెవేని రవీంద్ర</u> :-** మంచి ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న ఈ సమావేశం మార్పుకు కారణమవుతుంది. అయితే ఎన్నికైన కార్యవర్గ సభ్యుల కోసం ఒక ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించాలి. కొంతమంది కొత్త సభ్యులకు ఆంధ్రమహాసభ రాజ్యాంగం గురించి, మూలసూత్రాల గురించి తెలిసేలా కృషి చేయాలి. సమస్యల్ని సంవాదంతో తీర్చుకోవాలి తప్ప సందేహాలు పెంచుకొని అంతర్గత సమరాలు పెరగకుండా జాగ్రత్త పడాలి. గతంలోలాగా ప్రతినెల ఒక విజ్ఞానపీఠం నిర్వహించాలి. దర్పణంలోని ఫోటోల పై మాత్రమే కాకుండా వివిధ అంశాలపై కార్యవర్గ సభ్యులు స్పందించాలి. చవకబారు విమర్శలతో కాలయాపన చేయకుండా ప్రగతిశీల భావజాలంతో ముందుకెళ్ళినప్పుడు మహాసభ తప్పకుండా విజయం సాధిస్తుంది.

<u>వాసాల శ్రీహరి</u> :- ఇలాంటి సమావేశం ఇంత వరకు ఎప్పుడూ జరగలేదు. ఇది చాలా సంతోషకరమైన విషయం. ముఖ్యంగా నేను చెప్పదలుచుకున్నది ఒక్కటే.. జింఖానాలో ఆధునిక పరికరాలను అమర్చి దాన్ని మొత్తం ఏయిర్ కండిషన్డ్ చేయాలి. దాంతో సభ్యుల్లో దానిపట్ల ఆదరణ, ఆసక్తి పెరుగుతాయి. సభ్యుల ఇన్వాల్వ్‌మెంట్ కూడా పెరిగే అవకాశం ఉంది.

వీరేగాకుండా, ఈ సమావేశంలో **నక్క మనోహర్, బిట్ల బాలకిషన్, సంగోజీ లింగం, సామలేటి శ్రీనివాస్, తాటికొండ మోతీరాం, అన్నల్‌దాసుల రామ్‌కుమార్, రాంపెల్లి జ్ఞానేశ్వర్, సాదుల రమేశ్, కూచన్ బాలకిషన్, సిరిమల్లే శ్రీనివాస్, చిల్వేరి రమేశ్‌బాబు, కస్తూరి హరిప్రసాద్, చిలుక వినాయక్, శేర్ల ప్రహ్లాద్, క్యాతం ప్రకాశ్, జిందం భాస్కర్, వాసాల గంగాధర్, బేతి వెంకటరాజం, సురుకుట్ల సురేశ్, కస్తూరి సుధాకర్, ఏ. భద్రాచలం** తదితరులు కూడా తమ మనోగతాల్ని వ్యక్తం చేశారు.


ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ మాట్లాడుతూ, **సభ్యుల మనోగతాల్ని తప్పకుండా పరిగణలోకి తీసుకుంటామనీ, సానుకూల వాతావరణం ఏర్పాటు చేయడానికి శాయశక్తుల ప్రయత్నిస్తామనీ, అయితే సభ్యులంతా కూడా అందుకు సహకరించాలనీ, దర్పణం పత్రిక కోసం సంగెవేని రవీంద్ర ఎంతో సహకరించారనీ, అయితే సాంకేతిక కారణాల వల్ల ఈ సంచికలో ఆయన పేరు వేయలేకపోయామనీ, వచ్చేసంచిక నుండి ఆయన పేరు జాబితాలో ఉంటుందనీ ..** అన్నారు.

పరిపాలనాశాఖ ఉపాధ్యక్షులు అనుమల్ల రమేశ్ మాట్లాడుతూ, **ఈనాటి సభకు విచ్చేసిన వారందరికీ ధన్యవాదములనీ, ఎన్నో అమూల్యమైన సలహాలు ఇచ్చినందుకు, మహాసభ ప్రగతికోసం ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఎంతో సంతోషంగా ఉందనీ, సభ్యులు ముమ్ముందు కూడా ఇలాగే సహకరించాలనీ** కోరారు.

చివరగా అధ్యక్షులు సంకు సుధాకర్ మాట్లాడుతూ, **ఎన్నో అంశాలు చర్చకు రావడం ఆసక్తికరంగా ఉందనీ, సభ్యులంతా వివిధ రకాలుగా స్పందించినప్పటికీ అందరికీ ఆంధ్రమహాసభ అభివృద్ధి చెందాలన్న ఆకాంక్ష ఉండడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందనీ, సభ్యుల సూచనలు, సలహాలపై కార్యవర్గ సమావేశంలో చర్చించి అందరి ఆకాంక్షల్ని నెరవేర్చేందుక రాజ్యాంగ పరిధిలో ప్రయత్నిస్తామనీ..** హామీ ఇచ్చారు.

పరిపాలనాశాఖ సంయుక్త కార్యదర్శి **యెలిగేటి రాజ్‌కుమార్** వందన సమర్పణ గావించారు.





A.V. NAGESWARA RAO
PRO - Shriram Chits (M) Ltd.
anr28@rediffmail.com
Mob.: 98334 34572 / 9172523872
మీ విశ్వసనీయమైన ఆర్థిక
నేస్తం-నేటికీ, ఏనాటికీ!
శ్రీరామ్ చిట్స్
శ్రీరామ్ చిట్స్ (మహారాష్ట్ర) లిమిటెడ్,
418-419, బెజోలా కాంప్లెక్స్ సుమన్ నగర్ ఎదురుగా,
సియోన్-ట్రాంబే రోడ్, చెంబూర్ ఈస్ట్, ముంబయి-71.
ఫోన్ : +91 22 42680800-99
Shriram Chits
Empowering People Through Prosperity
• Chit Funds
• Deposits
• Life Insurance
• General Insurance
• Personal Loans
• S.M.E. Loans
• Loans Against property
• Gold Loan
• Loan For Gold Purchase
Shriram Chits (Maharashtra) Ltd.,
418-419, Bezzola Complex,Opp. Suman Nagar,
Sion-Trombay Road,Chembur (E), Mumbai - 400 071
Tel.: 42680800 - 99 Fax: 42680822
Advt.

# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

# The Bombay Andhra Mahasabha & Gymkhana

**10-C, Lakhamsi Napoo Road, Dadar (E), Mumbai - 400014. Tel. 24144377 / 24144388, Fax: 24119832.**


## BAMS - DARPANAM ADVERTISEMENT

## ORDER FORM

Name : ______________________________________________

Address: ______________________________________________

______________________________________________

Contact No: ______________________ Life Membership No. ____________

Advertisement in : Colour ☐ B/W ☐ Front / back inside ☐ Back ☐

Advertisement size : ______________________________________

Advertisement Matter supplying in format : ________________________

Date : ____________

Place : ____________

______________________
Signature of Member

### Advertisement Size & Rate

| | | | |
|---|---|---|---|
| 1. | Back Colour Page | - size 220 mm x 165 mm | - Rs. 5,000/- |
| 2. | Front & Back inside page | - size 220mm x 165 mm | - Rs. 4,000/- |
| 4. | Middle colour full page (Subject to availability) | - size 220mm x 165 mm | - Rs. 3,000/- |
| 3. | Middle colour ½ page (Subject to availability) | - size 105mm x 165 mm | - Rs. 2,000/- |
| 5. | Black & White full page | - size 220 mm x 165 mm | - Rs. 2,000/- |
| 6. | Black & White ½ page | - size 105 mm x 165 mm | - Rs. 1,000/- |

NOTE : Please send the advertisement content in JPEG format in a CD along with this Form and/or you can e-mail the same at mahasabha@gmail.com

# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

# The Bombay Andhra Mahasabha & Gymkhana

10-C, Lakhamsi Napoo Road, Dadar (E), Mumbai - 400014. Tel. 24144377 / 24144388, Fax: 24119832.

## ONE DAY PICNIC TO

## "KRISHNA RESORT & WATER PARK"

Mumbai Ahamedabad Highway No. 8, Taluka Vasai, Thane National Highway 8, Sasunavghar, Navghar, Maharashtra - 401 208

**Godbunder and Bayander Road, Opp. Royal Garden Resort.**

## Entry Form

Name : ______________________________________________

Address: ______________________________________________

Contact No: __________________ Life Membership No. _____________ No. of Persons _____

Details of the persons participating:

| Sr. No. | Name | Age | Gender | Relationship | Remark |
|---|---|---|---|---|---|
| 1 | | | | | |
| 2 | | | | | |
| 3 | | | | | |
| 4 | | | | | |
| 5 | | | | | |
| 6 | | | | | |

## Entry Fee

**Life Members**

**For Life Members & their Family i.e. Spouse, Unmarried Children & Parents**

Rs.200/- per Person

Childrens below 5 years - Free
( seat in bus will not be provided )

**Others**

**For Others and their Family members i.e. Childrens & Elders**

Rs.800/- per Person

**The fee includes Traveling, Entry Fee to Resort, Breakfast, Lunch and evening Snacks & Tea and all Resort Water Games**

Signature of Member

## NOTE

The ENTRY PASSES will be issued at Mahasabha only after making necessary payments.
Without Entry Passes Members will not be allowed to enter the Resort.
Last Date for receiving payment & issuing Entry Passes 18.04.2014 before 8pm.
Swimming Costume is compulsory for all.



Presenting
FAMILY SOLUTIONS
Investment Plans For Life Goals

Gangadhar Pillamarapu
CM Club, MDRT (USA), & Empowered Agent
**Mob: 90040 39150 | 93222 18929 | 24913408**

## OFFERING : Insurance & Investment Solutions

- Child's Future
- Wealth Builder
- Retirement

- Just Pay Rs.6405/- Health Insurance Cover Rs. 7 Lacs 2A + 2C, Compulsory deductible Rs. 3 Lacs, for age group upto 60 yrs.
- Just Pay Rs.240/- Insured Rs.1,00,000/- Accidental Cover for 5 years.
- Our office LIC satellite office : Pay Premium, Policy Status, Loan, Surrender, Maturity. Any service visit our office or Phone Request.
- LIC's Jeevan Anand : Jindagi Ke Saath Bhi... Jindagi ke Baad Bhi...

### Schemes Available

- Diabetic Health Policy
- Overseas Traval Insurance
- Senior Citizen Health Policy
- Motor Insurance
- High Safety HDFC FD 9.60%

PG
INVESTMENT SHOP

Advt.

Off.: B.D.D. Bldg., No.94, Shop No.20, Gr. Floor, Worli, Mumbai - 400 018 | Email : pginvestus@yahoo.com

Life Insurance / Mediclaim / Mutual Fund / New Passport / Tax Saving & Returns



BEST WISHES TO

# DARPANAM

**MONTHLY MAGAZINE**

**From**

## PITLA BALAKRISHNA

**Trustee Convenor**
**Padmashali Mitra Mandali**

505, Gandhar Tower, Sayani Road,
Prabhadevi, Mumbai - 400 025
99675 54587



# 1వ మే

ముంబయి మన కర్మభూమి

ముంబయిలో నివసించుతున్న తెలుగు భాంధవులందరికి

**"మహారాష్ట్ర అవతరణ దినోత్సవము"**

మరియు

**"ప్రపంచ కార్మిక దినోత్సవం"**

# శుభాకాంక్షలు



మీ శ్రేయోభిలాషి **తాళ్ళ తిరుపతి**

## ఒక మనవి

ఆంధ్రమహాసభ సభ్యులందరికీ సరికొత్తగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని సంకల్పించాం. కావున సభ్యులందరు ఈ క్రింద ఇచ్చిన కూపన్‌లో తమ వివరాలన్నీ స్పష్టంగా ఇంగ్లీష్ భాష లో పెద్ద అక్షరాల్లో పూర్తి చేసి పంపించాలనీ మనవి. వీలైతే ఇదే కూపన్‌ను కట్ చేసి, లేకుంటే ఈ వివరాలన్నీ తెల్లకాగితంపై వివ రంగా రాసి మహాసభ కార్యాలయానికి అందచేయాలనీ మనవి.

పేరు:---------------------------------

పుట్టిన తేది:--------రక్తపు గ్రూపు:-------------


చిరునామా:-----------------------------


ఫోన్ / సెల్‌నం:-------------------------

మెయిల్:------------------------------

పీజీ/ ఎల్‌జీ/ ఎల్‌ఎల్ క్రమసంఖ్య-----

**తాజా ఫోటో ఒకటి జతచేయగలరు.**




# అంతర్మథనం

సాహితీ దర్పణం



ఆనందభారతి

బ్రహ్మరాసిన రాతనో
అమ్మనేర్పిన బతుకు ఈతనో
ఈదుతున్న ఇలవేల్పులో
ఈసురోమని ఈ సాగరాన్ని
బారుమంటూ బరువుమోస్తూ
భవిత తెలియక అవిటివాణ్ణై
అవనీయందీ ఆటంకాలతో
మోయలేక దింపలేక
దిగులుతో ఏ దిక్కుతోయక
పక్కనున్న వాన్ని నమ్మి
ఒక్కనిగ నే చిక్కిపోయితి
ఎతలతో బహు వెతలతో
ఏది తోయక త్రోవతప్పి
విధిని తలుస్తూ
విషాదాన్ని మోస్తూ
వింతజీవినై నే
మనిషిగాక మరబొమ్మనై
స్వార్థ భరిత సమాజంతో
అవినీతిలో ఓర్వలేని
ఓ నాసిరకం జాతి నన్ను
దిక్కులేని దరికి జేర్చి
పిరికివాన్నంటూ
నిలదీస్తూ నను హేళన జేసి
వేలం వేస్తుంది నను
వెలలేని సరుకుగా
భరించలేని చురుకులతో
బ్రహ్మకు కూడా
మతి భ్రమించేట్టు....

❀❀❀

వివిధ దర్పణం

# తెలుగు సంస్కృతి అంటే...!

- సంగెవేని రవీంద్ర.
099871 45310

**ప్రపంచీకరణ నేపథ్యంలో పెల్లుబికిన పాశ్చాత్య విపరీత ధోరణుల వల్ల క్రమక్రమంగా ఊపిరి వదులుతున్న భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలతో పాటు వివిధ రాష్ట్రాల ప్రాంతీయ సంస్కృతులు, భాషలు కూడా నిర్వీర్యమవుతున్న ఈ దశలో తెలుగు సంస్కృతి, భాషాసాహిత్యాల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికీ ఉంది.**

ప్రతి ప్రాంతానికి ఒక సంస్కృతి ఉంటుంది. ఆ సంస్కృతి ఆ ప్రాంతానికి చెందిన మానవ సమూహానికి ప్రతిబింబంగా ఉంటుంది. ఒక ప్రాంతానికి చెందిన సాహితీ సంస్కృతులను విస్మరిస్తే ఆ జాతి మనుగడను, శాశ్వత చిరునామాను విస్మ రించినట్లే.. ప్రపంచంలో ఎవరు ఏ ప్రాంతంలో ఉన్నా తమ అస్తిత్వాన్ని నిలుపుకోవాలంటే తమ ప్రాంతానికి చెందిన సాహితీ సంస్కృ తులను తమలో ఆవాహన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది.

ఒక ప్రాంతానికి చెందిన సంస్కృతిని ప్రధానంగా ఆరు భాగాలుగా విభజించవచ్చు. **కళలు, వాస్తు నిర్మాణం, సాహిత్యం, ఆహార్యం, వస్త్రధారణ మరియు ప్రాంతీయత లేక తాత్వికత.**



దేశవ్యాప్తంగా మన తెలుగు సాహితీసంస్కృతులకు ఒక ప్రత్యేకత ఉంది. మన ఆచార వ్యవహారాలు దేశీయుల్నే కాదు విదేశీ యుల్ని కూడా అబ్బురపరుస్తాయి. మన భోజన రుచులు అందరినీ అలరిస్తాయి. మన వస్త్రదారణ గౌరవప్రదంగా ఉంటుంది. మన భాష అజంతా భాషగా ప్రపంచ భాషల్లో ప్రత్యేకతను సాధించుకుంది.

అన్నమయ్య, త్యాగరాజు తదితరుల కీర్తనలు, కూచిపూడి నాట్యం, బతుకమ్మ వేడుకలు మన జాతికి ఎంతో ప్రాధాన్యతని తెచ్చి పెట్టాయి. అన్నమయ్య, త్యాగరాజులాంటి వాగ్గేయకారులు తమ శబ్ద వ్యాకరణలతో కూడిన కీర్తనల వల్ల కర్నాటిక్ సంగీతానికి వన్నె తెచ్చారు. దాంతో మన తెలుగు సంగీతం అన్ని భాషల సంగీత స్వరలయలకు ఆదర్శనీయంగా మారింది. తమిళనాడుకు చెందిన భరత నాట్యానికి దీటుగా ఆవిష్కరించబడిన కూచిపూడి నాట్యం విశ్వవ్యాప్తంగా రసికుల మన్ననలు పొంది సరికొత్త నాట్యకళగా మన తెలుగు వారికి ఎనలేని కీర్తిప్రతిష్టల్ని తెచ్చిపెట్టింది. ప్రకృతినే ఆవాహన చేసుకొని తెలంగాణ ప్రాంతంలో జరుపుకునే బతుకమ్మ పండుగ వేడు కలు మన తెలుగుజాతికి విశిష్టతని కలిగించాయి.

తెలుగువారి వాస్తునిర్మాణాలను మూడు సాంప్రదాయ పద్ధతులుగా చెప్పుకోవచ్చు. ఒకటేమో శాతవాహనుల కాలం నాటి

అమరావతి కట్టడాలు, రెండవది కాకతీయుల వరం గల్‌లోని వేయిస్తంభాల గుడిలాంటి కట్టడాలు, మూడవది హైదరాబాద్‌కు చెందిన చార్మినార్ లాంటి కట్టడాలు. ఇలాంటి సాంప్రదాయ కట్టడాలు మన తెలుగువారికి మాత్రమే పరిమితం. ఈ నగరా ల్లో, ఈ కట్టడాల్లో మన తెలుగు సంస్కృతి ప్రతిబిం బిస్తుంటుంది.



సంస్కృతిని నిర్వచిస్తున్నప్పుడు భాష అత్యంత ప్రాధాన్యతని సంతరించుకుంటుంది. భాషా సంస్కృతులు ఒకదానికొకటి పర్యా యంగా మారతాయి. భాషలేకుండా ఏ సంస్కృతీ మనజాల దు. సంస్కృతిని నిర్దిష్టంగా నిర్వచించే సొంత భాష ప్రతి ప్రాంతా నికి, ప్రతి జాతికి ప్రాణవాయువు లాంటిది. ఏ భాషలో లేని పద్యం మన తెలుగువారికి ఎంతో గర్వకారణం. ఇటాలియన్ ఆఫ్ ఈస్ట్‌గా కొనియాడబడ్డ మన తెలుగు భాష రెండువేల సంవత్సరాల పూర్వా నికి చెందినదిగా కొందరు పరిశోధకులు భావిస్తున్నారు. ఆ రకం గా చూస్తే మన తెలుగు జాతి సంస్కృతి కూడా అంతే పురాతనమైనది.

సంస్కృతి మూలాల్ని కాపాడే మన భాషను పరిపుష్టం చేసిన వారిలో నన్నయ, తిక్కన, ఎర్రాప్రెగడ, శ్రీనాథ, పోతన, మొల్ల, తరికొండ వెంగుమాంబలాంటి వారెందరో ఉన్నారు. ఆధునిక తెలుగు వికాసంలో జాషువా, శ్రీశ్రీ, విశ్వనాథ, కాళోజీ, సి.నారాయణరెడ్డిలాంటి వారు కూడా ఉన్నారు. తెలుగు భాష గొప్పదనం వల్లే నేడు ప్రపంచవ్యాప్తంగా మన తెలుగు సంస్కృతి ఫరిడవిల్లుతోంది.

ఆహార నియమాలకు వస్తే.. మన తెలుగు వారి భోజన సాంప్రదాయాలు ప్రపంచ ప్రజలందరి నోళ్ళను ఊరిస్తాయి అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. తొక్కు అంటే ఆవకాయ, గొంగూర పచ్చడి, పులుసు, చారు, అరిసెలు, సకినాలు, గారెలు, సర్వపిండి, గటుక, జొన్నకూడు లాంటివి ఒక్క తెలుగువారికి మాత్రమే సొంతం. ఈ రుచుల్ని ఒక సారి చవిచూస్తే మనిషన్న వాడెవడూ వదిలిపెట్టడు. మన తెలుగు సంస్కృతికి ఇవి కూడా అద్దం పట్టేవే.




వస్త్రధారణ విషయానికొస్తే... తెలుగువారి పంచెకట్టు ను మించింది ఈ యావత్‌ప్రపంచంలో మరేదీ లేదు. ఎంత ఆధు నిక ప్రపంచంలో ఉంటున్నా తెలుగువారు ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో పంచెకట్టుకే మొదటి ఓటు వేస్తారు. ఎంతో సౌకర్యవం తంగా ఉండ డమే కాకుండా ఒక ప్రత్యేకశైలిలో కట్టడం వల్ల ఈ పంచెకట్టు చూపరులను ఇట్టే ఆకర్షిస్తుంది. పంచెకట్టు, పొడవు చేతుల చొక్కా, భుజం పై కండువా, తలపాగాతో తెలుగు వాడు అలా వెళ్తుంటే చేతులెత్తి నమస్కరించకుండా ఉండడం చాలా కష్టం.

ఫ్యాషన్ పేరుతో వివిధ రకాల దుస్తులు వ్యవహారంలో ఉన్నా, ఇప్పటికీ సాంప్రదాయ వేడుకల్లో అమ్మాయిలు కట్టే లంగా ఓణి **తెలుగు** కనికట్టు ముందు మరేదీ పనికిరాదు. రెండు జడలు వేసుకొని రంగురంగుల లంగా ఓణీలో ముస్తాబైన తెలుగింటి అమ్మాయిని చూస్తూంటే ప్రకృతే మనిషి రూపం దాల్చినట్టుం టుంది. మన తెలుగు సంస్కృతిలో లంగా ఓణీలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. చీరెల విషయానికొస్తే కళంకారీ, బిద్రి, పోచం పల్లి, గద్వాల్, మూడువేల సంవత్సరాల నుండి తనదైన ప్రత్యేక తను ఏర్పాటుచేసుక్ను వెంటకగిరి నేత చీరెలే తెలుగు సంస్కృతిని పెంచి పోషిస్తున్నాయి.

తెలుగు భాషా, ఆచారవ్యవహారాలతో పాటు తెలుగు నేలకు కూడా వేదకాలం నుండి ఎంతో ప్రత్యేకత ఉంది. ఈ నేల మీద భక్తి ఉద్యమాలెన్నో జరిగాయి.



బౌద్ధం, శైవం, వైష్ణవంతో పాటు క్రైస్తవం, ఇస్లాంలాంటి మతసాంప్రదాయాలు ఈ నేలను పునీతం చేశాయి. జిడ్డు కృష్ణమూర్తిలాంటి తత్వవేత్తల వల్ల తెలుగు నేల విశ్వవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఈ మట్టి, ఈ మట్టిపై వికసించిన సంస్కృతీ పరిమళాలు తెలుగుజాతిని ఒక ప్రత్యేక జాతిగా నిలబెట్టాయి.

అయితే, ఒకప్పుడు కరువు కాటకాల వల్ల, ఇప్పుడేమో ప్రపంచీకరణ వల్ల ఉపాధి కోసం తెలుగు నేలను వీడి పరాయి గడ్డపై స్థిర పడ్డ వారిలో తెలుగు సంస్కృతీ పరిరక్షణ ఎలా ఉందనే ప్రశ్న సహజంగానే ఉద్భవించవచ్చు. అమెరికాలాంటి దేశాల్లో నాటా, ఆటా లాంటి సంస్థలు తెలుగు సాహితీ, సంస్కృతుల పరిరక్షణ కోసం ఎంతో కృషి చేస్తున్నాయి. మన దేశానికి వస్తే తెలుగేతర రాష్ట్రాలలోని పలు సంస్థలు కూడా తెలుగు బాషావికాసాల కోసం, సాహితీసంస్కృతుల పరిమళింపు కోసం పాటుపడుతున్నాయి.

ఆధునిక నగరమైన ముంబయిలో కూడా తెలుగు సంస్కృతుల పరిరక్షణ ఎంతో ఘనంగా సాగుతోంది. తెలుగు సంస్కృతికి ప్రతీక లైన పండుగలు, పబ్బాలు, ఆచారాలు, సాంప్రదాయాలు అన్నీ ముంబయిలో సక్రమంగా జరుపుకుంటున్నాం. బొమ్మల కొలువు కానీ, దసరా వేడుకలు కానీ, సంక్రాంతి సంబరాలు కానీ, బతుకమ్మ పండుగ కానీ ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటున్నాం. తెలుగు వెలుగులకై, తెలుగుజాతి సర్వతోముఖాభివృద్ధికై పలు తెలుగు సంస్థలు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి.

ముంబయిలో తెలుగు సాహితీ పరిమళాల సుగంధం నేడు యావత్తు తెలుగు నేలని ముంచెత్తుతోంది. పలువురు రచయితలు, కవులు ఎందరో తెలుగు భాషపరిరక్షణకై నడుం బిగించి నడుస్తున్నారు. కథల పుస్తకాలు, కవితా సంపుటాలు, వ్యాసగుచ్ఛాలు ఎన్నో వెలువరిస్తున్నారు. భాషను రక్షించుకుంటే సంస్కృతిని రక్షించుకున్నట్టే కదా...!

ముంబయిని పర్యటించిన పలువురు రాజకీయ నాయకులు, సాహితీశిఖరాలు ముంబయిలోని తెలుగును తెగమెచ్చుకున్న సంఘటనలు కూడా ఉన్నాయి. స్వరాష్ట్రంలో కంటే ముంబయిలోనే తెలుగు ధనం, తెలుగుతనం ఎక్కువ అని కితాబులు కూడా ఇచ్చారు.


పాశ్చాత్య పోకడలు మన సంస్కృతిని దొంగదెబ్బ తీస్తున్నప్పటికీ ముంబయిలో ఇంకా పట్టుపరికిణీల్లో కిలకిల నవ్వే చిన్నారులు మీకు కనువిందు చేస్తారు. తెలుగు పండుగల్లో, ఇతర త్ర వేడుకల్లో కూడా తెలుగు వస్త్రధారణలో మహిళలు, పురుషులు అచ్చమైన తెలుగు సాంప్రదాయాల్ని పాటిస్తూ కనిపిస్తారు.


కానీ క్రమక్రమంగా తరం మారుతోంది. జీవన వేగంలో తలమునకలవుతున్న తెలుగువారు తెలుగుతనం కంటే ఎక్కువగా జీవి తంలో స్థిరత్వానికే ఎక్కువ విలువిస్తున్నారు. అందరిలాగే తెలుగోడు కూడా కుగ్రామంగా మారిన విశ్వపౌరుడిగానే తనను తాను మలుచు కుంటున్నాడు. ముంబయి తెలుగోడు కూడా అందుకు అతీతుడేం కాదు....

పరాయి రాష్ట్రంలో ఉంటున్న తెలుగువారి కోసం తెలుగు ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. భాషాసంస్కృతుల పరిరక్షణ కోసం చేస్తున్న కృషిలో ప్రభుత్వ భాగస్వామ్యం కూడా ఉండాలని ప్రముఖంగా కోరేందుకు, పోరాడేందుకు భాషాభిమానులు, సాహిత్యాభిమానాలు, సంస్కృతి పరిరక్షకులు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైన ఉంది.

దీపం ఆరింతర్వాత కుండల కొద్ది తెచ్చిన ఇంధనం వృధా అవుతుంది. దీపం ఇంకా కొడిగట్టకముందే చిటికెడు తైలం వేయడం అత్యవసరం. అందుకే తెలుగు భాషాసంస్కృతుల పరిరక్షణకు ముంబయిలో పలు సంస్థలు, వ్యక్తులు స్వచ్ఛందంగా చేస్తున్న కృషి చాలదు. ప్రభుత్వ అండదండలు కావాలి... ఉండాలి.

❋❋❋





Consulting Orthotist & Prosthetist
Dantala P.S. : 9821122034
Estd : 1988
DISSCO
Shree siddhi surgicals
PROSTHETIC & ORTHOTIC CENTRES
(SPECIALISTS IN DIABETIC FOOTWEAR)
Below Knee
Artificial Limb
Crutches
Axilla / Elbow
Cervical Collar
for Neck Pain
Wheel Chair
& Walking Aids
Back Brace for
Vertebral Extension
Vericose Vein
Stockings
Below Elbow
Artificial Hand
Back Pain belt
For Lumbar Pain
Diabetic Shoes
& Sandles
Computerised
Foot Scanning &
Foot Scanners from USA
HEAD OFFICE :
2-9/A, Merwanji Building, Gr. Floor, Opp. K.E.M. Hospital
Gate No.4, D.C. Road, Parel, Mumbai - 400 012.
Tel.: 2412 1729 / 2410 1097 | Telefax : 2415 0097
BRANCH OFFICE :
22/201, Anand Bhuvan, Gr. Floor, T.H. Kataria Marg,
Shobha Hotel Lane, Near Hinduja Hospital Bus Stop,
Mahim (W), Mumbai - 400 016.
Tel.: 2446 1090 / 2444 0379
✶ 20 Years in the Service of Disabled ✶
Website : www.sssurgicals.com | E-Mail : sales@sssurgicals.com
Advt.

# ఆంధ్రమహాసభ సభ్యులందరికీ ఒక సూచన

ఆంధ్రమహాసభను ప్రగతి పథంలో పరుగెత్తించేందుకు మేమూ. మాతో పాటు మీరంతా కూడా కంకణం కట్టుకోవాల్సిన తరుణం ఇది. మహాసభ కీర్తి కిరీటంలో మరెన్నో మణులను, మాణిక్యాలను పొదగాల్సిన సందర్భం ఇది. కార్యవర్గం తన వంతు కర్తవ్యాన్ని పూర్తి స్థాయిలో తప్పకుండా నిర్వహిస్తుందనీ మీకు విన్నవిస్తూ.. ఒక కార్యవర్గమే కాకుండా మరెందరో అనుభవజ్ఞులు, మేధావులు, ఉన్నతోద్యోగులు, సాంకేతిక నిపుణులు, సాహితీవేత్తలతో కూడన కొన్ని సబ్‌కమిటీలను కూడా అతిత్వరలో ఏర్పాటు చేసి వీరందరి సేవల్ని వినియోగించుకోవాలనీ సంకల్పించాం.

మహాసభకు సేవలందించాలంటే పదవులే ఉండాలనే అభిప్రాయాన్ని మార్చి, మహాసభ ప్రగతి సాధనలో ప్రతిఒక్కరికి భాగస్వామ్యం కలిగించాలన్నదే మా ఉద్దేశ్యం. మీరంతా సిద్ధంగా ఉండండి..! మహాసభ గౌరవాన్ని పెంచడమే కాక, మహాసభ శ్రేయోభిలాషులకు కూడా తగిన గౌరవాన్ని అందించాలన్నదే మా ధ్యేయం.

ఆంధ్రమహాసభ అధ్యక్షుడి నేతృత్వంలో ఈ క్రింది సబ్‌కమిటీలను ఏర్పాటు చేయనున్నాం. ఈ కమిటీలన్నింటికీ అధ్యక్షుడే బాధ్యతవహిస్తారనీ సవినయంగా మనవి చేస్తున్నాం.



**01. డెవలప్‌మెంట్ కమిటీ**

**02. ఫండ్‌రైజింగ్ కమిటీ**

**03. రాజ్యాంగ సవరణ కమిటీ**

**04. ఎలక్షన్ రిఫార్మ్స్ కమిటీ**

**05. తెలుగు సంఘాల సమన్వయ కమిటీ**

**06. మహాసభ లీజ్ అండ్ ప్రాపర్టీ కమిటీ**

ఇలా కొన్ని కమిటీలను ఏర్పాటు చేసి ఆయారంగాల్లో నిపుణులైన వారి సేవల్ని క్రియాశీలకంగా వినియోగించుకోవాలనీ, మహాసభ సంక్షేమం కోసం మనమంతా సమభావనతో, సహప్రయాణం చేయాలనే మా ఆకాంక్షకు సహాయ సహకారాలు అందిస్తారనీ ఆశిస్తున్నాం.

**ధన్యవాదములతో...**

# సభ్యులకు మనవి

- మీ చిరునామాగానీ, ఫోన్ నంబర్‌గానీ మారితే వెంటనే మాకు రాసి పంపండి.
- దర్పణంలో ప్రచురణార్థం కవితలు, జోక్స్, వింతలు విశేషాలు, చిన్న చిన్న కథలు, వ్యాసాలు రాసి పంపండి. ప్రచురణకు అర్హమైన వాటిని అవసరం వస్తే చిన్నచిన్న మార్పులు చేసి ప్రచురిస్తాం.
- సభ్యులు ఏదైనా సామాజిక, సాంస్కృతిక, సాహితీ, క్రీడా, విద్యా లాంటి రంగాల్లో ఏదైన అవార్డులు, రివార్డులు పొందినట్లయితే మాకు తెలపండి. వీలైతే అందుకు సంబంధించిన ఫోటో కూడా పంపండి. ప్రచురిస్తాం.
- రచనలు తమ స్వంతమనీ హామీ పత్రం జతచేయండి.
- ప్రచురణ విషయంలో సంపాదక వర్గానిదే తుది నిర్ణయం. వాదోపవాదాలకు తావులేదు.
- పెళ్ళి రోజులు, పుట్టిన రోజుల గురించి ముందుగా తెలపండి..ఉచితంగా ప్రచురిస్తాం.
- సభ్యులకు చెందిన సంతాప వార్తలు కూడా ప్రచురిస్తాం.

***ఈ దర్పణం ఆంధ్రమహాసభ సభ్యుల మనోదర్పణానికి దర్పణం కావాలన్నదే మా ఆశయం.***

## మీకు తెలుసు కదా..!

**మ**హాసభ అంటే కేవలం మనోరంజక కార్యక్రమాలు, కాలక్షేపాలే కావనీ, తెలుగు సాహితీ సంస్కృతులు పరిరక్షణ కేంద్రమనీ, తెలుగు ఐక్యతకు ప్రతీక అని **మీకు తెలుసు కదా..!** అంతేకాదండీ..! ఇంకా ఉన్నాయి..

### మీ భక్తి ప్రవృత్తుల కోసం..



**మ**హాసభ ప్రాంగంణంలోనే శ్రీ వెంకటేశ్వర దేవాలయం ఉంది. నిత్యపూజలతో కళకళలాడే ఆ స్వామివారిని దర్శించుకుంటే ఏ ఆపదలు రావనీ, ఆపదమొక్కుల వాడి ఆశీస్సులు అందరికీ అందుతాయనీ **మీకు తెలుసు కదా..!** అయితే ఇంకేం..? రండి..! సకుటుంబ సపరివారంగా మహాసభలో కొలువై ఉన్న ఏడుకొండలవాడిని దర్శించుకుని పాపపరిహారం పొందడమే కాకుండా మోక్షమార్గాన్ని సులభతరం చేసుకొండి..!

### మీ ఆరోగ్యం కోసం..



**'ఆరోగ్యమే మహాభాగ్యం'** అన్నారు పెద్దలు..మరి ఆరోగ్యం బాగుండాలంటే దేహం చురుకుగా ఉండాలి. దేహం ఆరోగ్యవంతంగా ఉంటే ఆలోచనలు నాణ్యంగా ఉంటాయి. మంచి ఆలోచనల కోసం, గొప్ప జీవితం కోసం దేహారోగ్యం ఎంతో అవసరం. దేహారోగ్యం కోసం మహాసభలో ఉచిత యోగా క్లాసెస్‌తో పాటు జింఖానాలో వ్యాయామ పరికరాలెన్నో ఉన్నాయి. ప్రతి ఉదయం మీరు జింఖానాకు వచ్చి వ్యాయామం చేసి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఆటలు ఆడుకోవచ్చు.. ఆనందం పంచుకోవచ్చు.. ఇవన్నీ **మీకు తెలుసు కదా..!**

### మీ విజ్ఞానం కోసం..



**పు**స్తకం **హస్త భూషణం** అన్నారు కదండీ..! అంతేకాదు.. పుస్తకాలు లేని ఇల్లు స్మశానంతో సమానమని కూడా అన్నారు. పుస్తకం మనిషి మస్తిష్కానికి ఎరువులాంటిది. అలాంటి విజ్ఞానజ్యోతుల్ని వెలిగించి పెంచే దాదాపు 8 వేల అమూల్యమైన గ్రంథాలెన్నో ఆంధ్రమహాసభలోని శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు గ్రంథాలయంలో మీ కోసం ఎదురుచూస్తున్నాయనీ **మీకు తెలుసు కదా..!**

### మీ సంస్కృతి కోసం..



**క**ళలు మన సంస్కృతికి తాళపు చెవులు. కళలు ఒక జాతికి దృవీకరణ పత్రాలు. నాట్యం, గానం, సంగీతం, సాహిత్యం అన్నీ కూడా మనిషిలోని చీకటి తెరల్ని తొలగించి, వెలుగు కిరణాలకు స్వాగతం పలికే దీపదారులు. మహాసభలో వివిధ నాట్య రీతుల్ని నేర్పించే తరగతులు నిర్వహిస్తున్న విషయం **మీకు తెలుసు కదా..!**

వీటితోపాటు ప్రతి నెలా విజ్ఞానపరం, వినోద, ధార్మిక కార్యక్రమాలు, ఆరోగ్యశిబిరాలు, కౌన్సిలింగ్ ప్రోగ్రాములు రెగ్యులర్‌గా జరుగుతాయి. దర్పణంలో కార్యక్రమాల వివరాలు తెలుసుకొండి.. రండి..! ఆంధ్రమహాసభ మనది.. మనందరిది..! కార్యక్రమాల్ని విజయవంతం చేద్దాం..! మన స్వాభిమానాన్ని పెంచుకొందాం..!! ఇది

**మీకు తెలుసు కదా...!!**

## సభ్యులకు సవినయ విన్నపం

ఆంధ్రమహాసభ మహారాష్ట్ర తెలుగువారందరికీ ఆరాధనాకేంద్రంగా ఉన్న విషయం అందరికీ తెలిసిందే.. అంతేగాక, తెలుగు సంస్థలన్నింటికీ మాతృసంస్థగా పేరుపొందింది కూడా.. అందుకే మహాసభలో జరిగే కార్యక్రమాల గురించి కానీ, కార్యకలాపాల గురించి కానీ సభ్యులైనవారు, సభ్యులుకానీ వారు కూడా ఎంతో ఆసక్తిగా చర్చించుకుంటారు. మహాసభ తెలుగువారి మానసపుత్రిక కావున ప్రతివారికి ఈ మహాసభ పట్ల ఎంతో గౌరవాభిమానాలు ఉన్నాయి.

అయితే మహాసభ గురించి ఎవరు, ఎక్కడ మాట్లాడినా, చర్చించినా మహాసభ గౌరవప్రతిష్టలకు భంగం వాటిల్లకుండా జాగ్రత్త పడాల్సిన కర్తవ్యం అందరిపైన ఉంది.

**మా మనవి ఏమనగా...**

మహాసభ గురించి ఎవరైన సలహాలు, సూచనలు ఇవ్వాలనుకున్నా, మహాసభ గురించి అభిప్రాయాలు వెల్లడించాలనుకున్నా దయచేసి ప్రధాన కార్యదర్శిపేరు మీద నేరుగా మహాసభ కార్యాలయానికే రాతపూర్వకంగా ఇవ్వాలనీ, వీధుల్లో, చౌరస్తాల్లో మహాసభ గురించి అనవసరమైన అధిక ప్రసంగం చేయడం భావ్యం కాదని విన్నవించుకుంటున్నాం.

అంతేగాకుండా, సోషల్‌మీడియాల్లో అంటే వాట్సప్‌లో కానీ, మెయిల్స్‌లో కానీ, ఫేస్‌బుక్‌లాంటివాటిలో కానీ మహాసభ గురించి విమర్శనాత్మకమైన చర్చలు చేయొద్దనీ, దీనివల్ల మనందరికి ప్రియమైన మహాసభను కించపరిచినట్లవుతుందని తెలియచేస్తున్నాం. మీరు రాతపూర్వకంగా ఇచ్చిన వాటిపై మేం కమిటీ మీటింగ్‌లో చర్చించి అవసరమనిపిస్తే మేం తీసుకోబోయే చర్యల గురించి రాతపూర్వకంగానే తెలియచేస్తాం. ఇది అందరికీ గౌరవంగా ఉంటుందని మరొక్కసారి మనవి చేస్తున్నాం.

మహాసభలో ఎన్నో సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉంది. అందుకోసం అధికారికంగా మేం ప్రయత్నిస్తాం. మీ సలహాలు, అభిప్రాయాలు మాకు ఎంతో అమూల్యం. వాటిని బహిరంగంగా చర్చించి సొంతకీర్తికోసమో, చవక ప్రచారం కోసమో వినియోగించకుండా నేరుగా మహాసభనే సంప్రదించాలనీ కోరుతూ..

మీ మనవిని మన్నించి సభ ప్రతిష్టను పెంచేందుకు సహకరిస్తారనీ ఆశిస్తున్నాం.

**సంకు సుధాకర్,**
అధ్యక్షులు

**యాపురం వేంకటేశ్వర్**
ప్రధాన కార్యదర్శి

## అవీ.. ఇవీ..!

ఆంధ్రమహాసభ అంటే ముంబయి తెలుగువారి స్వాభిమాన ప్రతీక. ఎలాంటి పదవులను ఆశించకుండా మహాసభ కోసం తమ సేవల్ని అందించే వారెందరో ఉన్నారు. అదే కోవలో...

మహేశ్వరం చంద్రశేకర్ అనే జీవిత సభ్యులు ఇప్పటికే తన సేవల్ని అందిస్తున్నారు. మహాసభలోని కంప్యూటర్స్, టెలిఫోన్స్ కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి, మహాసభ వెబ్‌సైట్‌ను అప్‌డేట్ చేయడానికి తన విలువైన సమయాన్ని వెచ్చించి సేవలందిస్తున్నారు.

అట్లాగే, సురేశ్ గెంట్యాల్‌గారు కూడా ఏసీల రిపేరింగ్‌కు, టీవీల పర్యవేక్షణకు ప్రత్యేకంగా తన సమయాన్ని కెటాయిస్తున్నారు. వీరిద్దరికీ మహాసభ తరపున హృదయపూర్వక ధన్యవాదములు.



మహాసభ ముఖపత్రిక దర్పణంను ప్రతినెలా మీకు రెగ్యులర్‌గా అందించేందుకు మేం కట్టుబడి ఉన్నాం. సమాచారంతో పాటు విలువైన సాహిత్యాన్ని అందించే విధంగా దాన్ని తీర్చిదిద్దుతున్నాం. అయితే ఇది చాలా ఖరీదైన వ్యవహారం గనక, మీరు, మీ పరిచయస్తులు దర్పణం కోసం ప్రకటనలు ఇవ్వాలనీ మనవి చేస్తున్నాం.

దీంతో మీకు తగిన గుర్తింపు లభించడమే కాకుండా, మహాసభకు మీ వంతు సేవలందించిన వారవుతారు. అంతేగాక, ప్రకటనల్ని ఇప్పించిన వారికి దర్పణంలో రాతపూర్వకంగా కృతజ్ఞతలు కూడా తెలుపుతామని మనవి చేస్తున్నాం.

# Mahila Shakha Election for the year 2014-15

## మహిళాశాఖ ఎన్నికల షెడ్యూల్ - 2014-15

It has been decided to conduct Mahila Shakha Elections for the year 2014-15 on 5th May, 2014 Monday, in the Mahila Shakha Managing Committee meeting held on 6th April 2014, at BAMS Conference Hall.


## The Election schedule as below

| | | |
|---|---|---|
| ISSUE OF NOMINATION FORMS: | 21st to 24th April, 2014 | 3.00 P. M. to 8.00 P.M. |
| FILING OF NOMINATIONS: | 22nd to 25th April, 2014 | 3.00 P. M. to 8.00 P.M. |
| DISPLAY OF VALID NOMINATIONS ON NOTICE BOARD: (*Reasons to be explained for rejections if any*) | 26th April, 2014 | 3.00 P. M. to 8.00 P.M. |
| WITHDRAWAL OF NOMINATIONS: | 27th to 28th April, 2014 | 3.00 P. M. to 8.00 P.M. |
| DISPLAY OF FINAL LIST OF VALID NOMINATIONS ON NOTICE BOARD: | 29th April, 2014. | 3.00 P. M. to 8.00 P.M. |
| **ELECTIONS:** | **5th May 2014, Monday** | 3.00 P. M. to 6.00 P.M. |
| COUNTING & DECLARATION OF RESULTS: | 5th May 2014 | 8.00 P. M. onwards |

By Order





లక్ష్మి జ్యూలర్స్



**LAXMI**
JEWELLERS

2430 1744
9870377535





మా వద్ద తెలుగు వారి అన్ని రకముల వెండి,
బంగారు నగలు విశ్వాస పూర్వకముగా 916 హోల్ మార్క్
తయారు చేసి ఇవ్వబడును, తయారు నగలు దొరుకును.
90 సంవత్సరాల నుండి ప్రసిద్ధి పొందిన నమ్మకమైన
ఇల్లందుల వారి దుకాణం

Dealers in : 916 Hall Mark Gold, Silver & Fancy Ornaments

ప్రో. ఇల్లందుల సుదర్శన్

Advt.

షాప్ నం. 4, పటేల్ మెన్షన్, ఖేడ్‌గల్లి,
సయాని రోడ్, ముంబయి- 400 025

Shop No. 4, Patel Mansion, Khedgally,
Sayani Road, Mumbai - 400 025

## జరిగిన కార్యక్రమాల దర్పణం



తేది
23-03-2014
ఆదివారం,
మ॥ 3.00 గంటలకు
**"వివాహ వేదిక"**

ప్రవాస తెలుగువారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో పిల్లలకు సరైన సంబంధాలు చూసి పెళ్ళి చేయడం ఎంతో ప్రాధాన్యతతో కూడుకున్నది. ఇంతపెద్ద విశాల ముంబయి మహానగరంలో అనుకూలమైన సంబంధాలు వెతకడమంటే తల్లిదండ్రుల ప్రాణం విలవిలలాడుతుంది. పరుగో పరుగు జీవితాలు ఒకవైపు, పక్కింటి వారిని కూడా పట్టించుకోలేనితనం మరోవైపు, దూరదూర ప్రాంతాల్లో విసిరేసినట్టున్న తెలుగువా రిలో ఎవరు ఎవరో తెలుసుకోవడం మరోచిక్కు. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలకు తగిన వధూవరులను వెతకడం ఎంతో కష్టతరమైన పని.

ఆంధ్రమహాసభకు చెందిన మహిళాశాఖ గత కొన్నేండ్లుగా ఇలాంటి తల్లిదండ్రుల ఇబ్బందుల్ని గ్రహించి తమ వంతుగా సహకరించాలనే సదుద్దేశ్యంతో నిర్దిష్టమైన తేదీల్లో ప్రతి సంవత్సరం వివాహవేదికలు నిర్వహిస్తోంది. అదే పరంపరలో నిర్వహించిన ఈ వివాహ వేదికలో పలువురు తల్లిదండ్రులు పాల్గొని తమ పిల్లల బయోడేటా వివరాలను ఇచ్చిపుచ్చుకున్నారు.



పాల్గొన్న వారంతా ఇలాంటి వివాహవేదికల్ని ప్రతి మూడు నెలలకొకమారు జరపాలనీ విన్నపం చేశారు. ఇందులో పాల్గొన్న వారి పిల్లల పెళ్ళిల్లు త్వరగా జరగాలనీ, అందరికీ మంచి జరగాలనీ మహిళాశాఖ అధ్యక్షురాలు పి.భారతలక్ష్మి, కార్యదర్శి సోమల్ లత మరియు కార్యవర్గ సభ్యులంతా శుభాకాంక్షలం దించారు.

---


## జరిగిన కార్యక్రమాల దర్పణం

తేది
27,28 మరియు 29
మార్చి 2014
మ॥ 1.00 గ॥ నుండి
**'ఆటల పోటీలు"**

ఆంధ్రమహాసభ మహిళా శాఖ అధ్వర్యంలో మూడు రోజుల పాటు క్రీడా పోటీలు నిర్వహించారు. ఇంటిల్లిపాది సుఖసౌఖ్యాల కోసం నిరంతంర పాటుపడుతూ, తన మానసిక ఉల్లాసాన్ని, తన ఆరోగ్యాన్ని కూడా ఇంటి సభ్యుల కోసం త్యాగం చేసే త్యాగమూర్తులైన మహిళలకు కాస్త వెసలుబాటు కల్పించి, వారిలో క్రీడాస్ఫూర్తిని పెంచేందుకు నిర్వహించిన ఈ క్రీడల్లో పలువురు మహిళలు పాల్గొని సందడి చేశారు. ప్రతి రోజు మధ్యాహ్నం ఒంటి గంట నుండి సాయంత్రం వరకు ఈ ఆటలపోటీలు నిర్వహించారు.

**తేది 27 మార్చి 2014 నాడు జరిగిన రమ్మీ ఆటలో విజేతల పేర్లు**

మొదటి బహుమతి : కళ్యాణీరావు
రెండవ బహుమతి: టి.కమలాకుమారి
మూడవ బహుమతి: వై. సత్యవతి



**తేది 28 మార్చి 2014 నాడు జరిగిన అష్టాచెమ్మ ఆటలో విజేతలు**

**మొదటి బహుమతి:**
సుసర్ల వాణీరావు, కె. వరలక్ష్మి, వారణాసి అనసూయ.
**రెండవ బహుమతి:**
కె. ఉమారావు, వై.సత్యవతి, ఇ.ప్రియంవద

**తేది: 29 మార్చి, 2014 నాడు జరిగిన క్యారమ్ ఆటలో విజేతలు**

**మొదటి బహుమతి:** టి. అపరాజిత, వై. లత.
**రెండవ బహుమతి:** ఇ.ప్రియంవద, వి. శ్యామల.
**మూడవ బహుమతి:** పి. భారతలక్ష్మి, నడిమెట్ల భారతి

**బ్యాడ్మింటన్ ఆటలో విజేతలు**

**మొదటి బహుమతి:** భోగ జ్యోతి, దేవీరావు.
**రెండవ బహుమతి:** టి. అపరాజిత, ఇ.ప్రియంవద

**బాస్కెట్‌బాల్ ఆటలో విజేతలు**

**మొదటి బహుమతి:** పి. భారతలక్ష్మి
**రెండవ బహుమతి:** ప్రభల సత్యవతి
**మూడవ బహుమతి:** దేవీరావు.



ఈ ఆటల పోటీల్లో ఎంతో ఉత్సాహంగాపాల్గొని విజయవంతం చేసిన మహిళలందరికీ మహిళాశాఖ అధ్యక్షురాలు పి. భారతలక్ష్మి, కార్యదర్శి సోమల్ లత మరియు కార్యవర్గ సభ్యులంతా అభినందనలు తెలిపారు.

---

## జరిగిన కార్యక్రమాల దర్పణం

తేది
31-03-2014
సోమవారం,
సా॥ 5.00 గంటలకు
**"ఉగాది సంబరాలు మరియు కవి సమ్మేళనం"**




శ్రీ జయనామ ఉగాది పర్వదిన సందర్భంగా ఆంధ్రమహాసభ ప్రాంగణంలో పలు వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. సాయంత్రం అయిదు గంటల నుండి రాత్రి 10.30 గంటల వరకు సాగిన ఈ వేడుకల్లో నగరంలోని నలుమూలల నుండి సభ్యులు, తెలుగు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ముందుగా ప్రధానకార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ సభకు స్వాగతం పలికారు. నూతన సంవత్సరంలో అందరూ ఆనందోత్సహాలతో, సుఖసంతోషాలతో కళకళలాడాలనీ, ఈ సంవత్సరం అందరికీ మేలు జరగాలనీ శుభాకాంక్షలందించారు. అధ్యక్షులు సంకు సుధాకర్ మాట్లాడుతూ, నూతన కార్యవర్గం సభికుల్ని అలరించే విధంగా కార్యక్రమాలు నిర్వహించడమే కాక, మహాసభ సర్వతోముఖాభివృద్ధి కోసం కట్టుబడి ఉంటుందని, సభ్యులంతా ప్రతి కార్యక్రమంలో తప్పని సరిగా పాల్గొని విజయవంతం చేసి తెలుగు స్వాభిమానాన్ని చాటాలనీ మనవి చేశారు.

తదుపరి జరిగిన జ్యోతి ప్రజ్వలనానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ కవి, విమర్శకుడు నాలేశ్వరం శంకరంతో పాటు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, మహిళాశాఖ అధ్యక్షురాలు పి.భారతలక్ష్మి, ట్రస్టీ కార్యదర్శి మంతెన రమేష్, పరిపాలనా విభాగపు ఉపాధ్యక్షులు అనుమల్ల రమేష్, సాహిత్యవిభాగ ఉపాధ్యక్షులు నడిమెట్ల యెల్లప్ప తదితరులు పాల్గొని జ్యోతిని ప్రజ్వలింపచేశారు.









శ్రీ జయనామ సంవత్సరంలో గ్రహఫలాలు, రాశి ఫలితాల గురించి వేదపండితులు మోహన్ పంచాంగపఠనం కావించారు. సంవత్సరానికి అధిపతులైన రాజు, మంత్రి, సేనాధిపతి తదితర నవనాయకుల గ్రహఫలితాలను శాస్త్రోక్తంగా పఠించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారం దరికీ షడ్రుచుల ఉగాది పచ్చడిని అందించారు. అంతేగాక, బూరెలు, పులిహోరను అందించి అలరించారు.



తరువాత జరిగిన కవిసమ్మేళనానికి హైదరాబాద్‌కు చెందిన నాళేశ్వరం శంకరం అధ్యక్షత వహించారు. విశిష్ట అతిథిగా ప్రముఖ శాస్త్రవేత్త నాగేశ్వరరావు వేదికనలంకరించారు. ఈ కవిసమ్మేళనంలో ముందుగా అంబల్ల జనార్దన్ తన కవితను వినిపించారు. తరువాత సంగెవేని రవీంద్ర, మచ్చ ప్రభాకర్, గాలి మురళీధర్, యు.కే.మేఘ, యెల్డి సుదర్శన్ పద్మశాలి, హైదరాబాద్ నుండి ప్రత్యేకంగా విచ్చేసిన ప్రముఖ కవయిత్రి జ్వలిత, గుర్రపు కిషన్, ఏవీ అనంతరామ్, నడిమెట్ల యెల్లప్ప, పి.బారతలక్ష్మి, గుంటుక పరుశురాం, గుర్రం బాలరాజు తదదితరులు తమ కవితల్ని వినిపించారు. గట్టు నర్సయ్య రెండు పాటలు పాడి సభికుల్ని అలరించారు.

ప్రముఖ రచయిత్రి, ముంబయి వాస్యవ్యురాలు తురగా జయశ్యామల, మహాసభ మాజీ అధ్యక్షులు డా॥ హరికిషన్ తెలుగు భాషా, సంస్కృతుల గురించి ప్రసంగించారు. ఈ కవిసమ్మేళనానికి నడిమెట్ల యెల్లప్ప వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

తరువాత జరిగిన సభాకార్యక్రమంలో అధ్యక్షులు సంకు సుధాకర్, ముఖ్యఅతిథి నాళేశ్వరం శంకరం, విశిష్ట అతిథి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్, ధర్మకర్త మంతెన రమేశ్, నడిమెట్ల యెల్లప్ప, వేముల మనోహర్ తదితరులు వేదికనలంకరించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఉగాది ప్రాశస్త్యాన్ని గురించి వివరించారు. ముఖ్యఅతిథి నాలేశ్వరం శంకరం మాట్లాడుతూ, ఉగాది పుట్టు పూర్వోత్తరాల గురించి, ఆంధ్రమహాసభ చేస్తున్న సేవల గురించి, కవి సమ్మేళనంలో పాల్గొన్న కవుల కవిత్వాన్ని గురించి సుదీర్ఘంగా ప్రసంగించి సభికుల మెప్పును పొందారు.






# కార్యక్రమములో పాల్గొన్న కవులు, వక్తలు



తురగా జయశ్యామల డా॥ జి. హరికిషన్ నడిమెట్ల యెల్లప్ప అంబల్ల జనర్ధాన్ యెల్ది సుదర్శన్ పద్మశాలి




ఎ.వి. అనంతరామ్ పి. భారతలక్ష్మి యు.కె. మేఘ గుర్రపు కిషన్ గుర్రం బాలరాజ్



జ్వలిత మచ్చ ప్రభాకర్ గాలి మురళీధర్ గుంటుక పరుశురాం సంగెవేని రవీంద్ర

ఈ కార్యక్రమంలో ట్రస్టీ చైర్మెన్ ఏక్‌నాథ్ సంగం, సభ్యులు పోతు రాజారాం, పరిపాలనాశాఖ ఉపాధ్యక్షులు అనుమల్ల రమేశ్, గట్టు నర్సయ్య, కోశాధికారి రాపెల్లి పరమేశ్వర్, సభ్యులు బదుగు విశ్వనాథ్, రాంపెల్లి జ్ఞానేశ్వర్, తాటికొండ మోతీరాం, కస్తూరి హరిప్రసాద్, బైరం రాంమోహన్, మహిళాశాఖ అధ్యక్షురాలు పి. భారతలక్ష్మి, కార్యదర్శి సోమల్ లత, సభ్యులు సంగెవేని విజయ, అపరాజిత, కరుణ, దేవీరావు, పి.పద్మ, వై.లతతో పాటు పలువురు తెలుగు ప్రముఖులు పాల్గొన్నారు. సాహితీ విభాగ సంయుక్త కార్యదర్శి వేముల మనోహర్ వందన సమర్పణ గావించారు.



## జరిగిన కార్యక్రమాల దర్పణం

తేది
4, 5 మరియు 6
ఏప్రిల్ 2014

### "నవగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు"




ఆంధ్రమహాసభలో నెలకొన్న వాస్తుదోషాలను గుర్తించి సభ్యులలో మరింత అవగాహన పెంచి, మరింత ప్రతిభావంతంగా ప్రగతిపథంలో సాగడానికి వాస్తు పండితులు డా॥సీవీఎల్ఎన్ శర్మ (కాకినాడ), శ్రీ మోహన్ సిద్ధాంతి గార్లు సభను వాస్తుపరంగా పరిశీలించి నవగ్రహ ప్రతిష్టాపన చేయాలని సూచించడం వల్ల ఒక సత్సంకల్పంతో నవగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాల్ని మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహించారు.

శ్రీ వెంకటేశ్వర మందిర ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుర్తాళం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీస్వామి సమక్షంలో మూడు మండపారాధనలు, గణేశ హోమము, వాస్తు హోమము, నవగ్రహ సంకల్ప పూజలను ఆరుగురు రుత్విక్కులు నిర్వహించారు.

తొలుత కుర్తాళం పీఠాధిపతికి మేళతాళాల మధ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. నవావర్ణపూజ,లలితా సహస్ర నామపూజా కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా లలితా వైభవంపై ఆయన ప్రవచనం చేశారు. సాధనతోనే లలితాదేవిని ప్రసన్నం చేసుకోవచ్చని ఆయన సూచించారు.

అనంతరం మహిళాశాఖ అధ్వర్యంలో 108 మంది మహిళలు పాల్గొన్న కుంకుమార్చనలో మైసూరు నుండి ప్రత్యేకంగా విచ్చేసిన శైలజ పాల్గొన్నారు. అమ్మవారిని వెండి నాణేలతో కుంకుమార్చన చేసి సహస్ర కమలాలతో అర్చించారు. దీంతో ఆంధ్రమహాసభ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. శ్రీ వెంకటేశ్వర మందిర ట్రస్ట్ చైర్మెన్ కెఎస్ కృష్ణమూర్తి, కార్యదర్శి కెఎస్ఆర్ మూర్తి, కోశాధికారి ఎస్వీ రామారావు, ట్రస్టీలు ఎఎస్ఆర్కే ప్రసాద్, ఓ.సుబ్రహ్మణ్యం, జెఎస్ ప్రభల, మహిళాశాఖ అధ్యక్షురాలు పి.భారతలక్ష్మి, కార్యదర్శి సోమల్ లత, ఆంధ్రమహాసభ ధర్మకర్తల మండలి కార్యదర్శి మంతెన రమేశ్, సభ్యులు కొత్తపల్లి రమేశ్‌బాబు, ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్, పరిపాలనాశాఖ





ఉపాధ్యక్షులు అనుమల్ల రమేశ్, సభ్యులు రాపెల్లి జ్ఞానేశ్వర్, కస్తూరి హరిప్రసాద్, బైరం రామ్‌మోహన్, తాటికొండ మోతీరాం, డా॥గుజ్జేటి గంగాధర్‌తో సహా ఎందరో మహిళలు, పురప్రముఖులు పాల్గొన్నారు.

మూడు రోజుల ఈ కార్యక్రమంలో చివరి రోజైన ఆదివారం నాడు కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానంద భారతిస్వాముల వారి పర్యవేక్షణలో నవగ్రహాలను ప్రతిష్ఠించారు. ఉదయం 9.30 గంటలకు పూర్ణాహుతి, వసోధర, నవగ్రహ విగ్రహ దాతలతో ప్రత్యేక పూజలు చేయించారు. నవగ్రహ యంత్ర ప్రతిష్ఠాపన జరిగింది. అంతకు ముందు నవగ్రహాలను గోమాతకు దర్శింపచేశారు. మహాసభలో ఉన్న వాస్తు దోషాలను నివారించేందుకు ప్రతిష్ఠించిన నవగ్రహాలతో మేలు జరుగుతుందనీ పీఠాధిపతి అన్నారు.

ప్రముఖ తెలుగు సినీ నటుడు సుమన్ విచ్చేసి స్వామివారి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా సుమన్‌ను ఆంధ్రమహాసభ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో అధ్యక్షులు సంకు సుధాకర్, ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్, ఉపాధ్యక్షులు అనుమల్ల రమేశ్ తో సహా పలువురు మహిళాశాఖ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

భక్తులందరికీ తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాదాన్ని కూడా అందించారు. ఈ కార్యక్రమంలో మందిర ట్రస్ట్ చైర్మెన్ కెఎస్ కృష్ణమూర్తి, కార్యదర్శి కెఎస్ఆర్ మూర్తి, కోశాధికారి ఎస్వీ రామారావు, మహాసభ ధర్మకర్తలు కె.రమేశ్‌బాబు, పోతు రాజారాం, అధ్యక్షులు సంకు సుధాకర్, ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్, అనుమల్ల రమేశ్, మహిళాశాఖ అధ్యక్షురాలు పి.భారతలక్ష్మి, కార్యదర్శి సోమల్ లతలతో పాటు పలువురు కార్యవర్గ సభ్యులు, పురప్రముఖులు పాల్గొన్నారు.







**జరిగిన కార్యక్రమాల దర్పణం**

**తేది 08.04.2014 ఉ॥. 10.00 గంటలకు "శ్రీరామ నవమి వేడుకలు"**

జగదభిరాముడు, జగత్కళ్యాణరాముడు, రఘుకుల సోముడు శ్రీరామచంద్రుడి కళ్యాణ మహోత్సవాలు ఆంధ్రమహాసభ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర పూజా మంది రం ట్రస్ట్ అధ్వర్యంలో నిర్వహించి న ఈ కార్యక్రమంలో ఆంధ్రమహాసభ అధ్యక్షులు సంకు సుధాకర్, పూజా మందిరం ట్రస్టీ ఎఎస్ఆర్‌కే ప్రసాద్ దంపతులు పాల్గొని వేదమంత్రోచ్చారణల మధ్య వైభవంగా రాములోరి కళ్యాణ మహోత్సవాన్ని జరిపించారు.





తర్వాత అష్టోత్తర అర్చన, మహిళాశాఖ వారు భక్తిగీతాలు ఆలపించారు. దీంతో భక్తులు తన్మయత్వంలో మునిగిపోయారు. అనంతరం మహాసభ మాజీ అధ్యక్షుడు డా॥హరికిషన్ సీతారాములకు మంగళ హారతులు ఇచ్చిన తర్వాత పూజా కార్యక్రమాలు ముగిశాయి. ఆ తర్వాత భక్తులు శ్రీ సీతారాములను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర పూజా మందిర ట్రస్టీ చైర్మెన్ కెవిఎస్ కృష్ణమూర్తి, కార్యదర్శి కెవిఎస్ఆర్ మూర్తి, సభ్యులు ఓ సుబ్రహ్మణ్యం, ఆంధ్రమహాసభ ధర్మకర్తలు కె.రమేశ్‌బాబు, ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్, సభ్యులు కస్తూరి హరిప్రసాద్‌లతో పాటు మహిళాశాఖ అధ్యక్షురాలు పి.భారతలక్ష్మి, కార్యదర్శి సోమల్ లత, ఉపాధ్యక్షురాలు టి. కరుణశ్రీ, సంయుక్త కార్యదర్శి టి.అపరాజిత, సభ్యులు బోగా జ్యోతిలక్ష్మి, పి.పద్మ, పి.దేవీరావు, సంగెవేని విజయ, వై.లత తదితరలు పాల్గొన్నారు.

---

## త్వ ర లో...

మహాసభలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడానికై సభ్యుల అనుమతి పొందడానికి, మా కార్యవర్గంలో చర్చించి, వారి ఆమోదంతో, సహకారంతో సర్వసభ్యసమావేశాన్ని నిర్వహించాలనుకుంటున్నాం.. ఎందుకంటే...

**- మహాసభలోని గదులను అత్యాధునికంగా, ఏసీ లతో సహా తీర్చిదిద్దాలి.**

**- రాజ్యాంగ సవరణ చేయాలి**

**- ఎన్నికల సవరణలు చేపట్టాలి.**

**- సభ్యత్వం, సభ్యుల ప్రవేశం గురించి చర్చించాలి..**

ఇలా .. ఎన్నెన్నో మహాసభను ప్రగతిపథంలో పరుగెత్తించేందుకు సర్వసభ్యుల సహాయ సహకారాలను పొంది, అందరి ప్రమేయంతో పలు పనుల్ని చేపట్టాలి. ఇందుకోసం ప్రజాస్వామ్యబద్దంగా అవసరమైన చర్యలు, చర్చలు అన్నీ పాటిస్తూ, అందరమొక్కటై నడవాల్సిన అవసరం ఎంతైనా ఉంది... వివరాలు మరో సంచికలో...

ధన్యవాదములతో...

**సంకు సుధాకర్**
**అధ్యక్షులు.**

**యాపురం వేంకటేశ్వర్**
ప్రధాన కార్యదర్శి










## జరుగబోయే కార్యక్రమాల

## దర్పణం

**తేది**
**20.04.2014**
**ఆదివారం**
**"విహార యాత్ర"**

**"మ**నిషన్నాక కాసింత కళాపోషణ ఉండాలన్నాడో..." మహాకవి. కళాపోషణ ఎలా వున్నా, ఈ పరుగోపరుగుల జీవితంలో మనిషి కలలు కనడానికి కూడా సమయం చాలడం లేదు. మానసికానందానికి దూరమై, పోటీ ప్రపంచంలో ఎక్కడ వెనకబడిపోతామోననే భయంతో నిరంతరం పరుగులిడుతూనే ఉన్నాడు. కానీ మనిషికి ధనార్జనతో పాటు వినోదం, విజ్ఞానం సమపాళ్ళలో లభించినప్పుడే ఆనందమయమైన జీవితాన్ని అనుభవించగలుగుతాడు.

అందుకే ఆంధ్రమహాసభ ఈ గురుతర బాధ్యతను గుర్తించి ఒక వినోదానందాలతో కూడిన ఒక విహారయాత్రను నిర్వహించాలనీ సంకల్పించింది. తేది: 20 ఏప్రిల్, 2014, ఆదివారం నాడు ఈ విహార యాత్రను నిర్వహించనున్నారు. వసయి తాలూకాను ఆనుకొని ఉన్న ముంబయి అహ్మదాబాద్ హైవే నం 8 పై, నవఘర్‌లోఉన్న కృష్ణ రిసార్ట్ అండ్ వాటర్ పార్క్‌కు ఈ విహార యాత్ర సాగుతుంది.

## ఇందుకోసం సభ్యులకు కొన్ని సూచనలు మరికొన్ని వివరాలు

**సభ్యులకు**
సభ్యుల కుటుంబ సభ్యులకు అంటే భార్య లేక భర్త, పెళ్లికాని పిల్లలు, సభ్యుల తల్లిదండ్రులకు...
రూ।। 200/- ఒక్కొక్కరికి..

**సభ్యులు కానీ వారికి ....**
రూ।। 800/- ఒక్కొక్కరికి..

### సూచన

- అయిదు సంవత్సరా లోపు పిల్లలకి పూర్తిగా ఉచితం కానీ బస్సులో సీటు మాత్రం కెటాయించబడదు.
- విహార యాత్రలో పాల్గొను వారికి రిసార్ట్ ఎంట్రీ, ఉదయం బ్రేక్‌ఫాస్ట్, లంచ్, సాయంత్రం స్నాక్స్ అండ్ టీ పూర్తి ఉచితం.
- రిసార్ట్‌లోని అన్ని గేమ్స్‌లో, వాటర్ గేమ్స్‌లో కూడా కూడా ఉచితంగా పాల్గొనవచ్చు..
- చార్జీలు చెల్లించేందుకు, ఎంట్రీ పాసు పొందుటకు చివరి రోజు తేది: 18.04.2014 రాత్రి 8.00 గ।। లోపు.
- స్విమ్మింగ్ కాస్ట్యూమ్స్‌లు ఎవరివి వారే తెచ్చుకోగలరు.
- **కుటుంబ సభ్యుల విషయంలో తప్పుడు సమాచారం ఇచ్చినట్లు రుజువైతే ఆంధ్రమహాసభ సభ్యులైనప్పటికి ప్రతి ఒక్కరికి రూ।। 800/- చొప్పున వసూలు చేయబడును.**



**రండి..!**
**ఒక్కరోజు కోసమైన మనమందరం చీకూచింతల్ని వదిలి,**
**హాయిగా ఆనందోత్సాహాల మధ్య గడుపుదాం..!**
**ఇతర వివరాలకు..**
**ఆంధ్రమహాసభ కార్యాలయంలో సంప్రదించండి..**

**కథ**

# వెన్నెల మంట

- ఆర్యం సిద్ధార్థ



**"నీ చూపుల వలలో నా ఆత్మ చిక్కుకుంది.. నీవు వెళ్ళిపోయావు.. కరిగిపో యిన జీవనసంధ్యలో తళుక్కుమన్న ఏ హర్షకిరణపు స్మృతులనో నెమరేసుకుంటూ ఇసుక తిన్నెలపై పడుకొని స్వప్నిస్తుంటాను....**

**మళ్ళీ నీవే..!!"**

భారంగా మారిన ఒంటరితనం క్షణాల్ని ఓడించేందుకు బిగ్‌బజార్ వెళ్లినప్పుడు, అక్కడ హృదయంలోని ఏకాకి చీకటి నిశ్శబ్దజ్వాలల్ని శీతలీకరించేందుకు ఐస్‌క్రీం కొని నోట్లోపెట్టుకునే ప్రయత్నంలో ముద్దగా అది నా షర్ట్‌పై పడినప్పుడు, వేయి వీణలు ఒకేసారి మ్రోగినట్లు నవ్వుల వర్షంలో ఆమె నన్ను తడిపేసింది..

ఆ జలతరంగ్ ధ్వనులకోసమే కదా ఇన్నేళ్ళ ఒంటరితనపు జీవితాన్ని లాగుతున్నది.. ఆ నవ్వుల పరిమళాల్ని నింపుకునేందుకే కదా నా హృదయపు గదిని ఇంతకాలం ఖాళీగా ఉంచుకున్నది.

అనుకోకుండా తలతిప్పి చూశాను.

వెన్నెల్ని, తేనెను, పసిడిని కరిగించి, పకృతి సౌందర్యాన్నంతటిని అందులో కలిపేసి, ఏకాగ్రతతో అపూర్వంగా ఆ బ్రహ్మ సృష్టించినట్లున్న ఓ మెరుపుతీగ.. తళతళలాడుతున్న ఆ పెదవులపై ఇంకా నవ్వుల పువ్వులు రహస్యంగా పూస్తూనే ఉన్నాయి. నా కళ్ళతో ఆమె కళ్ళు కలవగానే వాటిలో కాస్త బెరుకు.. మొహమాటంగా నేను కూడా నవ్వాను.. తలతిప్పుకుంది..

వచ్చాను గనక ఏదో ఒకటి కొనాల్సిందే.. అటూ ఇటూ తిరుగుతున్నాను. నాకు తెలియకుండానే నా చూపుల్లో ఏదో అన్వేషణ.. నాకు తెలుస్తూనే ఉంది నా గుండెలో ఏవో సరికొత్త రాగాలు శృతిచేసుకుంటున్నాయని.. అక్కడ కౌంటర్ వద్ద బిల్ చెల్లిస్తూ మళ్లీ ఆమె.. గబగబ వెళ్ళాను.. అప్పటికే ఆమె సెక్యూరిటీ దాటి బయటకు వచ్చేసింది. అనుసరించాను..

"ఎక్స్క్యూజ్‌మీ మేడమ్.."

ఆ కళ్ళలో ప్రశ్నార్థకం..

"అబ్బే ఏం లేదండి.. మీ నవ్వు చాలా బాగుంటుంది.. అందుకే.. మిమ్మల్ని అభినందించాలని..."

ముంబై కార్పోరేట్ కల్చర్ మొహమాటాన్ని చాలా వరకు తగ్గి ంచింది. అనుకో కుండా వచ్చిన ధైర్యం అది.

"థాంక్స్ ఫర్ ది కాంప్లిమెంట్.. అండ్ సారీ ఫర్... "

ఫర్వాలేదండి.. ఆ స్థితిలో ఎవ్వరైనా నవ్వేవారే.." ఆమెను సమర్థించాను.

''అయ్యాం కావ్య.." చేయందించింది చాలా క్యాజువల్‌గా..

''అయ్యాం నితిన్.. ముల్లర్ అండ్ ముల్లర్ లో హెచ్‌డీని" కాస్త దర్పం..

ఆమె నవ్వింది.. మరోసారి వెన్నెల కురిసింది.

++++

**ఒకే హృదయపు వేదికపై రెండు ఆత్మల సంగమమం.. శరీరాలు మాత్రం నీది నీదే.. నాది నాదే..!!**

పుణే ఎక్స్‌ప్రెస్ హైవే పై హొండా సిటీ నా చేతుల్లో పుష్పకవిమానంలా పరుగెత్తుతోంది. పక్కన కావ్య. "లాంగ్ డ్రైవ్ నాకిష్టం" అని చెప్పినప్పుడు ఆమె కళ్ళలో ఏదో అస్థిరత.. అది నాకు కనిపించకుండా చేసిన విఫల ప్రయత్నం. ఎక్కువ వ్యతిరేకించకుండానే ఒప్పుకుంది.

గత రెండు నెలలుగా రోజూ కలుస్తూనే ఉన్నాం. ఎల్ అండ్ టి రిసోర్స్ విభాగంలో ఆమె రిసెప్షనిస్ట్. ఖచ్చితమైన టైమింగ్స్. అయినా కొన్ని క్షణాల్ని దొంగిలించడం నేర్చుకున్నాం. ఆమె ముప్పై.. నేను అయిదెక్కువ.. నా అన్వేషణకు పూర్ణవిరామం పెట్టే సమయం దగ్గర పడిందనుకుంటున్నాను.. కారు గాలితో పోటీపడుతోంది.

"కావ్య.. నిన్ను వదిలి నేను ఉండలేను.."

చిన్నగా నవ్వు.. ఎంతో దగ్గరగా ఉన్నట్లే ఉంటుంది. అయినా ఏదో దూరం.. పక్కనే కూర్చున్నప్పటికీ ఇద్దరి మధ్య ఏదో అఖాతం.. ఒక పట్టాన ఆమె అర్థం కావడం లేదు. కానీ ఆమె సన్నిధిలో అన్ని మరిచిపోతాను. ఆమె కోసం ఏదైనా చేసేందుకు సిద్ధం. ఈ మాత్రం పరిచయంలో నాకు తెలిసింది.. ఆమె ఇంటి ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమేననీ.. ఆమెకు గిఫ్టులు

పుచ్చుకోవడం అసలే ఇష్టం లేదు. కాకుంటే ఏదో కారణం చెప్పి గత నెల పోస్ట్ డేట్ చెక్కు ఇచ్చి నా వద్ద 25 వేలు తీసుకుంది. చెక్కు వద్దన్న వినని ఆమె స్వాభిమానం ఆమె పట్ల నాలో అభిమానాన్ని మరింత పెంచింది.

నెల క్రితమే చెప్పాను.. "కావ్య..! ఐ లవ్ యూ.." అని.

"ప్రేమంటే హృదయాన్ని పారేసుకోవడం కాదు.. ఒంటరిగా ఉన్నప్పుడు నవ్వుని, కలిసినప్పుడు కాలాన్ని పారేసుకోవడమే.." కొటేషన్ ఇచ్చి నవ్వింది. ఇంత వరకు నా ప్రేమకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. కానీ నాలో విశ్వాసం పెరిగిపోతోంది. ఎప్పటికైనా కావ్య నాదేననీ.. కారును మెరీన్ డ్రైవ్ స్టేషన్ వద్ద ఆపాను. ఆమె దిగి స్టేషన్‌లోకి వెళ్లిపోయింది లోకల్ ట్రైన్ ఎక్కేందుకు..

ఆకస్మాత్తుగా నాలుగు రోజుల్నుండి ఆమె కనిపిం చడం మానేసింది. గుండెలో ఏదో దడ. అన్నీ పోగొట్టుకు న్నట్లు ఏదో బాధ.. అతి కష్టం మీద ఆమె అడ్రస్ సంపాదిం చాను. సాయంత్రం ఆరు గంటలకు అనిబిసెంట్ రోడ్‌లోని ఆమె ఫ్లాట్‌కు వెళ్లి బెల్ మోగించాను.

రెండు క్షణాల తర్వాత డోర్ తెరిచి ఎదురుగా ఆమె..

నన్ను చూడగానే ఆ కళ్ళలో ఏదో తత్తరపాటు.. అలిసినట్లుగా ఉందామె.

"ర..రండి..!" గొంతులో వణుకు వినిపిస్తోంది.

లోపలికి వెళ్ళాను. వన్ రూమ్ కిచెన్ ఫ్లాటది. ఎదురుగా బెడ్ పై చిక్కిశల్యమైన ఒక మగ దేహం. ఆయన కళ్ళు నన్ను చూడగానే ప్రశ్నార్థకంగా కదిలాయి.

"మీకు చెప్పాను కదా.. నితిన్ అని,,," అంటూ నన్ను పరిచయం చేసింది. నా ముఖంలోని భావాలు చదివిందేమో..

"ఈయన మా వారు.. పార్థ్.."

ఒక్కసారిగా భూమి కంపించినట్లుగా అనిపించింది. ఆశల శిఖరాలు పెళ్ళున కూలినట్లు అనుభూతి. కళ్ళముందు వేగంగా కదిలే వలయాలు.. మెదడు బ్లాంక్.. నిలబడలేక అక్కడే ఉన్న ప్లాస్టిక్ చైర్ పై కూలబడిపోయాను..

"నాకు క్యాన్సరండీ.. ఎక్కువ కాలం బతకను. డాక్టర్‌లు చేతులెత్తేశారు..అందుకే రోజులు లెక్కిస్తూ ఇంట్లోనే పడి ఉంటున్నాను. కావ్య చాలా మంచిదండీ.. మాకెవరూ బంధువులు లేరు. నన్ను ఏదో ఒక చారిటేబుల్ హాస్పిటల్‌లో పడేసి వెళ్ళి నీ జీవితాన్ని సరిదిద్దుకొమ్మని ఎంత చెప్పిన వినకుండా ఈ రోగిష్టివాడితో కాలం వెళ్ళదీస్తోంది. మీ గురించి నాకు కావ్య మొత్తం చెప్పింది. మీ అనుబంధం గురించి కూడ నాకు తెలుసు.. మీరు చేస్తున్న సహాయానికి థాంక్స్.." నూతిలో నుండి వస్తున్నట్లుగా ఆయన మాటలు..

కావ్య వెక్కివెక్కి ఏడుస్తోంది..

"మిమ్మల్ని మోసం చేయాలని కాదండి.. అలిసిన నా హృదయానికి కాస్త ఆలంబన కోసం.. అవసరాలకు కాస్త సహాయం కోసం మీతో పరిచయం పెంచుకున్నాను కానీ మిమ్మల్ని మోసం చేయాలని మాత్రం కాదు. నా అందం చూసి ఎందరో నన్ను వాడుకోవాలని చూశారే తప్ప నా మనస్సును చదవాలని ఎవరూ అనుకోలేదు. మీరొక్కరే నిజాయితీగా నన్ను ప్రేమిస్తున్నాని చెప్పారు. నేనిచ్చిన చనువును అపార్థం చేసుకోకుండా నా గుండెకు దగ్గరయ్యారు. కానీ నేను మిమ్మల్ని ప్రేమించలేదు. ప్రేమించలేను... నా ప్రేమ పార్థ్ కోసమే.. ఆయన బతకడనే విషయం మా ఇద్దరికీ తెలుసు. ఆయన లేకున్నా ఆయన జ్ఞాపకాలతో నేను బతగ్గలను.. అంతేగానీ మరొక్కరిని ప్రేమించలేను. మీరు మంచి వారు. మీ సాన్నిధ్యంలో నేను సేఫ్టీగా ఫీలయ్యేదాన్ని. నాకు పెళ్ళయిందని చెబితే మీ స్నేహం నాకు దొరకదనే స్వార్థంతోనే ఈ విషయాన్ని దాచాను తప్ప మిమ్మల్ని బాధించాలని కాదు. మీలో ఆశలు పెంచాలనీ కాదు.. తప్పయితే క్షమించండి.."

కిటికీ నుండి బయటకు చూశాను. ఆనాడు పున్నమి అనుకుంటా.. చందమామ నిండుగా ప్రకాశిస్తున్నాడు. చూస్తుండగానే చీకటి మబ్బులు ఆయన్ని ఆక్రమించు కున్నాయి. అయినా వెలుగుల్ని ఆ మబ్బులు పూర్తిగా కట్టివేయ లేకపోతున్నాయి. మబ్బుల్ని చీల్చుకుంటూ చల్లని కిరణాలు దూసుకువస్తున్నాయి.. నా హృదయాకాశంలోని చందమామను మాత్రం కారు మబ్బులు శాశ్వత చీకట్లోకి నెట్టివేశాయి..

పార్థ్ దగ్గరకు వెళ్లి ఆయన నుదుటిపై చెయి వేసి అప్యాయంగా నిమిరాను. కావ్య ఏడుపు తగ్గింది. పార్థ్ కళ్ళలో ఏదో నిశ్చింత..

నా చందమామ జారిపోయింది.. అయినా ఎందుకో బాధగా అనిపించడం లేదు. ఇక్కడ కాకపోయినా చందమామ ఎక్కడో ఓ చోట వెన్నెల కురిపిస్తూనే ఉంటుందిగా..

నిర్మలంగా.. ప్రశాంతంగా.. పవిత్రంగా... ప్రేమగా...!!

**నువ్వొకసారి నా హృదయంలోకి తొంగి చూశావు..**
**ఇప్పుడక్కడన్నీ విషాద సంకేతాలే..! నా ఒంటరితనపు ఖేదాలే..!!**

❋❋❋

# VIVEK CLASSES

ESTD. - 1997

VIVEK CLASSES

((Classes Known for Best Results))

New Branch Opened Behind Jijamata Bus Stop For Following.....

e-class™ Learning Centre

## Kinder Garden

(PLAY GROUP, NURSERY, JR. KG, & SR. KG)

I^st to IV^th

V^th to IX^th

S. S. C

H. S. C Commerce

(S.P/ Maths/IT)

Admission Started for the Academic Year 2013-2014

Private S.S.C And H.S.C Commerce Batches

Advt.

Contact : 9769258327 / 9664548299 /9029211830

**Head Office :**
B.D.D. Chawl No. 84/19,
Ground Floor, Worli,
Mumbai-400 018.

**Branch :**
Behind Jijamata Bus Stop,
Nalanda Gyan Kalamandir,
Worli, Mumbai - 13.

# ధర్మకర్తలమండలి



**Sangam Eknath**
BOT - Chairman



**Manthena Ramesh**
BOT - Secretary



**Kottapalli Ramesh Babu**
BOT - Member



**Moola Siddareddy**
BOT - Member



**Margam Rajpal**
BOT - Member



**Pothu Rajaram**
BOT - Member



**Sanku Sudhakar**
BOT - Ex-Officio



**Yapuram Venkateshwar**
BOT - Ex-Officio



**Anumalla Ramesh**
BOT - Ex-Officio

తేది 2 మార్చ్, 2014 నాడు జరిగిన ఆంధ్రమహాసభ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన నలుగురు ధర్మకర్తలు మంతెన రమేశ్, మార్గం రాజ్‌పాల్, ఏక్‌నాథ్ సంగం, పోతు రాజారాం తో సహా సభ్యులు కె.రమేశ్‌బాబు, మూల సిద్ధారెడ్డి, ఆంధ్రమహాసభ నూతన అధ్యక్షులు సంకు సుధాకర్, ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్, పరిపాలనా శాఖ ఉపాధ్యక్షులు అనుమల్ల రమేశ్‌లతో తేది 02.04.2014 నాడు ధర్మకర్తల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ధర్మకర్తల మండలి చైర్మెన్ ఎల్వీరావు కూడా పాల్గొన్నారు.

సభ్యులంతా ఏక్‌నాథ్ సంగంను నూతన ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా, మంతెన రమేశ్‌ను కార్యదర్శిగా ఎన్నుకున్నారు. తదనంతరం సభ్యుల హర్షధ్వానాల మధ్య తాజా మాజీ చైర్మెన్ ఎల్వీరావు నూతన పదాధికారులకు పదవీబాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఎంతో అనుభవం ఉన్న ఏక్‌నాథ్ సంగం, మంతెన రమేశ్ గార్ల అధ్వర్యంలో ఆంధ్రమహాసభ నూతన కీర్తి శిఖరాలను అందుకుంటుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



